


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

మంగళవారం 04-11-2025 పేజీలు: 17


# కూటమిలో సెగ!!

➢ తీరు మార్చుకోని ఎమ్మెల్యేలు..! ➢ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కూటమి నేతలు ?టిడిపి ➢ జనసేన నేతల మధ్య కొనసాగుతున్న కోల్డ్ వార్..! ➢ ఎమ్మెల్యేల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు ➢ షాడో ఎమ్మెల్యే ల తీరుపై చంద్రబాబు సర్కార్ అసంతృప్తి ➢ ముఖ్యమంత్రి చెప్పిన పట్టించుకోని వైనం ➢ ప్రజలలో చులకన అవుతున్న కూటమినేతలు ➢ ప్రచారంలో ఉన్న జనసేన నేత ఓవర్ యాక్షన్ పై పవన్ దృష్టి..! ➢ వచ్చే ఎన్నికలలో ఆ ప్రభావం కచ్చితంగా ఉంటుందన్న రాజకీయ విశ్లేషకులు



2వ పేజీలో

సింహాద్రి అప్పన్న దర్శనం కు

## డీజీపీ దంపతులు..



- ఆలయ అధికారులు డీజీపీ దంపతులకు ఘన స్వాగతం
- స్వామివారి మూలవిరాట్ సన్నిధిలో ప్రత్యేక పూజలు

2 లో

ఆంధ్రా మెడికల్ కాలేజీలో 2 లో

## ఫ్రెషర్స్ డే వేడుకలు



డ్రగ్స్ కేసులో

## వైకాపా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు అరెస్ట్..

- డ్రగ్స్ కేసులో మరో ఇద్దరు అరెస్టు చేసిన పోలీసులు
- రైల్వే స్టేషన్ లో పట్టుకున్న ఈగల్ టీమ్..టాస్కోర్స్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డీసీపీ మేరీ శాంతి




(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

డ్రగ్స్ కేసులో వైఎస్సార్‌సీపీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు కొండా రెడ్డి అరెస్టు అయ్యారు. ఈ కేసులో డ్రగ్స్ ను అక్రమ రవాణా చేస్తున్న చరణ్ అనే యువకుడిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. దురంతో ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో చరణ్ అనే యువకుడు బెంగళూరు నుంచి విశాఖపట్నానికి వస్తుండగా ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ కలిసి అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 48 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. (తరువాయి 2వ పేజీలో)

## వీడిన భార్యాభర్తల మృతి మిస్టరీ..?

- హత్యగా తేల్చిన పోస్ట్ మార్టం నివేదిక..?
- అనుమానంతోనే భార్యను హత్య చేసినట్లు సమాచారం
- మృతురాలు గర్భం లో పండంటి మగ బిడ్డ..!
- తీవ్ర విషాదం లో కుటుంబ సభ్యులు
- మరెంత లోతుగా దర్యాప్తు మొదలు పెట్టిన ఫోర్త్ టౌన్ పోలీసులు





2వ పేజీలో

# కూటమిలో సెగ..!!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

2024 లో మళ్లీ వైసిపి ప్రభుత్వం రాకుండా ఉండేందుకు టిడిపి, జనసేన, బిజెపి కలిసి ఒక కూటమిగా ఏర్పడి బరిలోకి దిగి విజయం సాధించి అధికారం చేపట్టారు. ఏడాది వరకు కూటమిపాలన బాగానే జరిగింది. ఏడాది తర్వాత మంత్రులు అలాగే ఎంపీలు అదేవిధంగా ఎమ్మెల్యేలలో మార్పులు చోటు చేసుకున్నాయి. వారిలో అహంభావం పెరిగింది, గర్వం పెచ్చి మీరింది, ఆదిపత్య ధోరణి పెరిగింది,దీంతో వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వస్తున్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే విశాఖ జిల్లాలో పరిస్థితి చాలా భిన్నంగా ఉంది.

ఇక్కడ టిడిపి – జనసేన నేతల మధ్య సరిగా సఖ్యత కుదరడం లేదు.ప్రతి విషయంలో ఆధిపత్య పోరు కోసం ఇరు పార్టీ నేతలు రోడ్డున పడుతున్నారు.

మా ప్రియారిటి తగ్గిపోతుంది అంటూ ఒకరికొకరు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. అయితే విశాఖలో మాత్రం పాలనపై టిడిపి పూర్తిగా పట్టు సాధించింది అని చెప్పవచ్చు.ఇది జనసేనకు మింగుడు పడడం లేదు. చాలా ప్రభుత్వ కార్యక్రమాలలో జనసేన నేతలకు కూడా ఇంపార్టెన్స్ ఇవ్వడం లేదని జనసేన నాయకులు తమ అభిప్రాయాన్ని బహిరంగంగా తెలియజేస్తున్నారు. జిల్లాలో 15 అసెంబ్లీ,మూడు పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. వైసీపీ గెలుచుకున్న అరకు ఎంపీ.,పాడేరు,అరకు ఎమ్మెల్యే సీట్లు మినహాయిస్తే, కూటమి ఖాతాలో 12 అసెంబ్లీ,రెండు ఎంపీ స్థానాలు ఉన్నాయి. వీటిలో జనసేన గెలుచుకున్న యలమంచిలి..విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, వంశీకృష్ణ యాదవ్.,వైజాగ్ ఎంపీ శ్రీ భరత్ లు మాత్రమే కొత్త ముఖాలు. మిగిలిన నేతలంతా రెండేళ్లు అంత కంటే ఎక్కువ సార్లు గెలిచిన వాళ్లు కాగా,సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు స్పీకర్ గానూ,వంగలపూడి అనిత హోం మంత్రిగానూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచిన సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్న చోట సొంత పార్టీలోనే అంతర్గత విభేదాలు ఉంటే,జనసేన శాసనసభ్యులకు టీడీపీ ఇంచార్జలకు ఎక్కడా పొసగడం లేదు. కూటమి ధర్మం ప్రకారం ఎమ్మెల్యేనే అల్టిమేట్ అని ప్రభుత్వం విస్పష్టంగా చెప్పేస్తోంది. కుమ్ములాడుకుని రోడ్డున పడితే కష్టమేనని సంకేతాలు పంపించింది. ఈ నేపథ్యంలో కడుపు మండిన కూటమి నేతలు ఎమ్మెల్యేల వ్యవహార శైలి మీద ఎప్పటికప్పుడు ఫిర్యాదులు పరంపరను కొనసాగిస్తున్నారట. శాసనసభ్యులు అవినీతి, అక్రమాలు, పక్షపాత ధోరణిపై ఆధారాలతో సహా రిపోర్టులు ఇస్తున్నట్టు భోగట్టా.ఆర్థిక వ్యవహారాలు, మైనింగ్, లిక్కర్ సిండికేట్లు వంటివి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయి.ఎమ్మెల్యేలు ఒకరికొకరు ఎదురుపడితే ఆప్యాయంగా పలకరించుకుంటూ మాట్లాడుకుంటున్నారు.కానీ వాస్తవంగా ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ అధిష్టానానికి ఫిర్యాదులు చేసుకుంటున్నారు.ఆట టిడిపి పరిస్థితి అలాగే ఉంది ఇటు జనసేన పరిస్థితి కూడా అలాగే ఉంది.ఎవరు కూడా ఎక్కడ తగ్గడం లేదు.ప్రజా ప్రతినిధులుగా ఒక్క శాతం పని చేస్తే దానిని 100 శాతం గా వారు పబ్లిసిటీ చేసుకుంటున్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయకుండా వారి సొంత ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారు.విశాఖ ఓ జనసేన నేత తీరు పై తీవ్ర మైన అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది.అడపాదడపా ప్రజలలోకి వస్తూ తాము ప్రజలకు ఏదో చేస్తున్నట్టు బిల్డప్పులైతే ఇచ్చేస్తున్నారు.కానీ వాస్తవంగా ప్రతి నియోజకవర్గంలో అనేక పెండింగ్ సమస్యలు కుప్పలుగా ఉన్నాయి.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గరగా వస్తున్న చాలా వరకు సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయి.పది సమస్యలు ఉంటే అందులో రెండు సమస్యలు పరిష్కరించి మొత్తం అంతా చేసేసామంటూ ఎమ్మెల్యేలు గొప్పలకు పోతున్నారు.ఇదిలా ఉంటే దీనికి తోడు వర్గ పోరు కూడా మొదలైంది.అది టిడిపిలో స్పష్టంగా కనిపిస్తుంది. పార్టీలో తమదే పై చేయి అనిపించుకోవడం కోసం టిడిపి నేతలు చాలా శ్రమ పడుతున్నారు.టిడిపిలోనే రెండు మూడు గ్రూపులుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో ఒకరికి ఒకరు పడకపోవడం, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం, ఒకరి పనులకు మరొకరు ఆటంకం కలిగించడం కొనసాగుతూ ఉంది.అలాగే జనసేన పార్టీలో కూడా పలు వివాదాలు ముసురుకున్నాయి.ఆ పార్టీలో కూడా అసంతృప్తివాదులు ఎక్కువ పెరిగిపోయారు.పార్టీలో మొదటి నుంచే కష్టపడి పనిచేసిన వారికి జనసేన పార్టీ అధిష్టానం సరైన ప్రయారిటీ ఇవ్వడం లేదని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు.కొందరు కార్పొరేటర్ లు అయితే తమ స్థాయి ఎమ్మెల్యే అన్నట్లుగా అతిగా ప్రవర్తిస్తున్నారు.ఈ కారణంగా టిడిపి నేతలు జనసేన పై విరుచుకుపడుతున్నారు.విశాఖ జిల్లాలో కానీ విశాఖ నగరంలో గాని కూటమి ప్రభుత్వంలో ఆధిపత్యం చలాయిస్తున్న టిడిపి కూటమిలో ఉన్న బిజెపి, జనసేన పార్టీ నేతల అభిప్రాయాలను అసలు పరిగణలోకి తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.ప్రజా సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించకుండా వార సొంత ప్రయోజనాల కోసమే ఎక్కువగా ప్రియార్టీ ఇస్తూ ఉండటం పట్ల ఈ మూడు పార్టీ నేతలపై ప్రజలకు విసుగు పుట్టింది. వైకాపాను కాదని కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రజలకు ఈ మూడు పార్టీలు చేసింది ఏమీ లేదంటూ ఇప్పటికే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తుంది.ఎన్నికలలో ఖర్చుపెట్టిన డబ్బును తిరిగి సంపాదించాలనే యావతో ప్రజాప్రతినిధులు కసితో పని చేస్తున్నారు తప్పితే ప్రజలకు మంచి చేయాలని కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.విశాఖ జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి నివేదికలు వెళ్తూనే ఉన్నాయి. ఆయన ఎమ్మెల్యేలకు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఎవరు కూడా వ్యవహరించవద్దని గట్టిగానే హెచ్చరికలు జారీ చేశారు.అయినప్పటికీ ఎవరు కూడా సీఎం మాట వినకుండా తమకు నచ్చినట్లుగా వ్యవహరిస్తూ అవినీతి కుంపటి చుట్టూ తిరుగుతూ ప్రభుత్వానికి చెడ్డ పేరుని తీసుకువస్తున్నారు.

# సింహాద్రి అప్పన్న దర్శనం కు డీజీపీ దంపతులు..



**సింహాచలం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా దంపతులు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని సందర్శించి,స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి సంప్రదాయ పద్ధతిలో అత్యంత ఘనంగా స్వాగతం పలికి, ఆలయ మర్యాదలు నిర్వహించారు. రాష్ట్ర పోలీసు విభాగ అధిపతి హోదాలో విచ్చేసిన హరీష్ కుమార్ గుప్తా దంపతులకు ఆలయ అధికారులు,వేద పండితులు ఆలయ ప్రాంగణంలో సాదర స్వాగతం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, పర్యవేక్షణ అధికారి కే వెంకటేశ్వరరావు స్వయంగా వారికి ,పూలమాలలతో గౌరవించారు. నాదస్వర నినాదాలు మరియు పండితుల వేదఘోషల మధ్య సంప్రదాయ మంగళవాయిద్యాలతో డీజీపీ దంపతులను ఆలయ లోపలికి తీసుకువెళ్లారు.అనంతరం హరీష్ కుమార్ గుప్తా దంపతులు ముందుగా భక్తుల పాలిట కొంగుబంగారంగా భావించే కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం బేడ మండపం చుట్టూ భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రదక్షిణ చేశారు. ప్రధాన ఆలయంలో స్వామివారి మూలవిరాట్ సన్నిధిలో వారికి ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు దంపతులకు వేద మంత్రాల నడుమ వేదాశీర్వచనములు అందజేశారు. ఈ సందర్భంగా, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.అనంతరం వారికి స్వామివారి జ్ఞాపిక పటం మరియు పవిత్ర ప్రసాదాలను భక్తిపూర్వకంగా అందజేశారు.పోలీసు విభాగం రాష్ట్ర ప్రజల భద్రతకు, శాంతిభద్రతా పరిరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయం. స్వామివారి కటాక్షం ఎల్లప్పుడూ వారి కుటుంబంపై మరియు రాష్ట్ర పోలీసు విభాగంపై ఉండాలని స్వామి వారి ఆలయ అర్చక స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ డీసీపీ కింజరపు ప్రభాకర్, ఏసీపీ శ్రీ పృథ్వీరాజ్, గోపాలపట్నం సీఐ సన్యాసి నాయుడు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**– ముఖ్య అతిథి లతో అలంకరణ**

**– ఘనంగా ఆహ్వాన్ 2025**

**– వై బ్యాచ్ కు స్వాగతం..**

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

ఆంధ్రా మెడికల్ కాలేజీ గ్రాండ్ ఫ్రెషర్స్ డే – ఆహ్వాన్– 2025 ఫ్రెషర్స్ డే వేడుకలు సోమవారం సాయంత్రం క్యాబ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, గౌరవ అతిథిగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధీర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై 25 బ్యాచ్‌కి చెందిన 250 మంది కొత్త వైద్య విద్యార్థులను ఏఎంసీ సోదర సంఘంలోకి స్వాగతించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంకా ఏఎంసీ ప్రిన్సిపాల్, అడిషనల్ డీఎంఈ డా. కె.వి.ఎస్.ఎమ్. సంధ్యా దేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ ఐ. వాణి, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డా. వి. మన్మధరరావు, పరిపాలన వైస్ ప్రిన్సిపల్ లి డా. వి. రాజేంద్ర ప్రసాద్,డాక్టర్ ఎ. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసులో

## వైకాపా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు అరెస్ట్..

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ఉదయం మీడియా సమావేశంలో డీసీపీ..2 ఈ కేసు పై వివరాలు వెల్లడించారు. గత నెల 31తేదీన గీత్ చరణ్ అనే యువకుడు విశాఖ నుండి బెంగళూరుకు విమానంలో వెళ్ళాడు.అక్కడ నుండి తన ఫోన్ నుండి వైకాపా స్టూడెంట్ వింగ్ లీడర్ కొండా రెడ్డి మరియు సంథన్ మధ్య సంభాషణ జరిగింది.అదే రోజు, కొండా రెడ్డి స్నేహితుడు డొంక గణేష్ యొక్క ఫోన్‌పే ఖాతా ద్వారా రూ. 25,000/– సంథన్ కు పంపించాడు దీనితో, సంథన్ మొత్తం 50 ఎల్ఎస్డి బ్లాట్స్ కొనుగోలు చేసి, వాటిలో 48 ఎల్ఎస్డి బ్లాట్స్ ను గీత్ చరణ్ కు ఇచ్చి, 2 బ్లాట్స్ ను తన దగ్గర ఉంచుకున్నాడు. ఈనెల ఒకటో తేదీన గీత్ చరణ్ బెంగళూరు నుండి రైలు ఎక్కి విశాఖకు బయలుదేరి రెండో తేదీ విశాఖ కు చేరుకున్నాడు. రైల్వే స్టేషన్ నుండే కొండా రెడ్డి ఫోన్ చేసి విశాఖ కు వచ్చినట్లు తెలిపాడు.రైల్వే స్టేషన్ బయట వేచి ఉండమని చెప్పడం తో కొద్ది సేపట్లోనే కొండా రెడ్డి మరియు హర్షవర్ధన్ నాయుడు అక్కడికి చేరుకొని. గీత్ చరణ్ వద్ద నుండి ఎల్ఎస్డి బ్లాట్స్ తీసుకునే సమయంలో, పక్క సమాచారం అందుకున్న ఈగల్ టీమ్,టాస్కోర్స్ పోలీసులు ముగ్గురు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారుని డీసీపీ తెలిపారు.

# వీడిన భార్యాభర్తల మృతి మిస్టరీ..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

అక్కయ్యపాలెం సంఘం ఆఫీస్ సమీపంలో జరిగిన దంపతుల మృతి కేసు విచారణలో పలు నిజాలు వెలుగు చూశాయి.పోలీసులు ఏదైతే ఊహించి దర్యాప్తు కొనసాగించారో అదే నిజమైనట్లు తెలుస్తోంది.భార్యను గొంతు నులిమి హత్య చేసి ఆ తర్వాత భర్త కూడా భయంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం..!!పోస్టుమార్టం నివేదికలో భార్యపై అనుమానంతో ఆమె గొంతు నులిమి చంపినట్లు వైద్యులు ఆనవాళ్లు గుర్తించినట్లు తెలుస్తుంది!!దీంతో ఈ కేసు మిస్టరీ వీడింది. సూరిశెట్టి వాసు(35), అనిత (24)కు ఎనిమిది నెలల క్రితం వివాహమైంది. గత నెల రోజులుగా భార్యను అనుమానించడం మొదలు పెట్టినట్లు అనిత తల్లితండ్రులు తెలిపారు.ఇద్దరమధ్య తరచుగా గొడవలు జరుగుతూ ఉండేవని పేర్కొన్నారు. వాసు తన తల్లిని మధురవాడ పంపించాడు సాయంత్రం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి లోపల గడియ పెట్టి ఉంది దీంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసింది.పోలీసులు తలుపులు తెరవగా వాసు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం అలాగే కిందపడి అనిత మృతి చెందిన ఉండడం కనిపించింది.వెంటనే స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోస్టుమార్టం నివేదికలో భర్త ఆమె గొంతు పై బలంగా హత్య చేసినట్లు.. చివరకు ఆమె మృతి పై సందేహాలు నిజమయ్యాయి. అయితే అప్పటికే ఆమె ఏడు నెలల గర్భిణీ కావడంతో ఆముతోపాటు తన గర్భంలో ఉన్న శిశువు కూడా మృతి చెందడం జరిగింది.పండంటి మగ బిడ్డ ఉన్నట్లు తెలుస్తోంది.భార్యపై అనుమానమే అతను ఈ ఘాతుకానికి పాల్పడడానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.

# బెట్టింగ్ యాప్ ల పై ఉక్కు పాదం..

- బెట్టింగుకు సహకరిస్తున్న ఇద్దరు అరెస్టు
- రిమాండ్ కు తరలింపు
- వరుస కేసుల్లో దూసుకుపోతున్న సైబర్ క్రైం





(విశాఖ క్రైం, మేజర్ న్యూస్)

బెట్టింగ్ యాప్ లపై విశాఖ పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. నిర్వాహకులను వారికి సహకరించే వారిపై కూడా కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి జల్లెడ పెడుతూ బెట్టింగు నిర్వాహకులకు నిద్ర లేకుండా చేస్తున్నారు. ఢిల్లీ కేంద్రం గా ఆన్లైన్ లో రెడ్డి అన్న, స్ప్రింటర్స్, మహా దేవ్ బుక్,స్టేక్ 786 ప్లాట్ఫారం ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న, బెట్టింగ్ ముఠాలకి మనీ మ్యూల్ బ్యాంకు అకౌంట్స్, (మ్యూల్ అకౌంటు లను వుద్దేశపూర్వకంగా నకిలీ కంపెనీ పెట్టి ఫర్మ్ పేరుమీద కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి ఆ అక్కౌంట్ ని సైబర్ నెరగాళ్ళకి అమ్మటం.. సప్లై చేస్తూ మోసపూరిత బెట్టింగ్ కి సహకరిస్తున్న విశాఖ సిటీ మాదవధార అలాగే వెంకోజీపాలెం ప్రాంతాలకు చెందిన బోనెల వెంకటరావు (23), హరియాల శ్రీకాంత్ (28) అనే ఇద్దరు వ్యక్తులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. పక్కా సమాచారం మేరకు పత్యేకమైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో వారిని అదుపులోకి తీసుకొని పరిశీలించగా విస్తుపోయే నిజాలు తెలిసాయి.ఆ ఇద్దరు వ్యక్తులు సుమారుగా 35 బ్యాంక్ అక్కౌంట్స్ ని ఓపెన్ చేయించి పైన పేర్కొన్న బెట్టింగ్ యాప్స్ కి అక్కౌంట్స్ సప్లయ్ చేసేవారు.అందుకు వీరు భారీ మొత్తం లో కమిషన్ రూపంలో తీసుకునేవారు. ముఖ్యంగా సదరు అక్కౌంట్స్ అన్నీ కరూర్ వైశ్య బ్యాంక్,కర్ణాటక బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుల్లో ఓపెన్ చేసి అక్కడ నుంచి అక్కౌంట్స్ డీటైల్స్ ని చత్తీస్గఢ్ రాష్ట్రంలోని భిలాయ్ కి చెందిన ప్రేమ్ అనే వ్యక్తికి తర్వాత ఢిల్లీ కి చెరవేసేవారు.ఈ విదంగా ప్రత్యక్షంగా బెట్టింగ్ ముఠాలకి సహాయ చేస్తున్నారని ముద్దాయిలని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

## ఆంధ్ర వైద్య కళాశాల రేడియాలజీ విద్యార్థులకు బంగారు పతకాలు

**డా.జి.పుష్పిత, ప్రథమ స్థానం వైజాగ్ సిటీ సబ్ చాప్టర్ అవార్డు దక్కింది**

**విశాఖ సిటీ, నవంబర్ 3, మేజర్న్యూస్:** గీతం విశ్వవిద్యాలయం లో నిర్వహించిన రేడియాలజీ రాష్ట్ర స్థాయి సదస్సు నిన్న ఘనంగా ముగిసింది. ఈ సదస్సు లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు నిర్వహించిన పరిశోధన పత్రాలు మరియు పరిశోధన పత్రికలు ప్రదర్శనలో ఆంధ్ర వైద్య కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు అద్భుతం గా రాణించారు. రాష్ట్ర స్థాయిలో 180 పరిశోధన పత్రికలు ప్రదర్శనకు అనుమతి లభించగా డా. జి. పుష్పిత, ప్రథమ స్థానం లో నిలిచి ప్రతిష్టాత్మకమైన వైజాగ్ సిటీ సబ్ చాప్టర్ అవార్డు బంగారు పతకం అందుకున్నారు. అలాగే 150 పరిశోధన పత్రాలు ప్రదర్శించగా డా. జయగురు సంబతరాజన్ ద్వితీయ బహుమతిగా డా. రాజారెడ్డి బంగారు పథకం మరియు డా. మేఘన అడిగ ప్రత్యేక ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అవార్డు లు అందుకున్న విద్యార్థినీవిద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, కింగ్ జార్జ్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డా. వాణి, రేడియాలజీ విభాగాధిపతి డా. బుజ్జి బాబు, రేడియాలజీ ఆచార్యులు డా.ఉమా మహేశ్వర రావు, ఫాకల్టీ మరియు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## జివిఎంసి పీజీఆర్ఎస్ లో 137 వినతులు



**విశాఖపట్నం, నవంబర్ 3, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 137 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 137 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 20, 3వ జోన్ కు 16, 4వ జోన్ కు 25, 5వ జోన్ కు 17, 6వ జోనుకు 34, 7వ జోనుకు 02, 8వ జోన్ కు 16, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 06 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్.. అకౌంట్సు విభాగమునకు 07, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజినీరింగు విభాగమునకు 26, మొక్కల విభాగమునకు 07, యుసిడి విభాగమునకు 18 కలిపి మొత్తంగా 137 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం అదనపు కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు, పర్యవేక్షక




ఇంజనీర్లు కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, ఏడుకొండలు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఎమ్.ఆర్.ఎస్ అప్పారావు, పిఒ-యుసిడి పి.ప్రసన్నవాణి, డిపిఓ శాంతి కుమారి, డీసీపీలు హరిదాసు, రామమోహనరావు, ఏసీపీ లు, సివిఒ డా.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, ఆర్.ఎఫ్.ఒ కృపావర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం

**ఆరిలోవ, నవంబర్ 3, మేజర్న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ ఆలయం వద్ద ఉన్న హైమాస్ట్ లైట్స్ ప్రమాదకరంగా ఉందని రాసిన వార్తకు జీవీఎంసీ ఎలక్ట్రికల్ అధికారులు స్పందించి సోమవారం ఆ స్తంభాన్ని క్రేన్ సహాయంతో చుట్టుపక్కల ఎక్కడ దేనికి తగలకుండా చాకచక్యంగా తొలగించారు. తొందర్లోనే స్తంభాన్ని వేస్తామని జీవీఎంసీ ఎలక్ట్రికల్ ఎఈ రాజేష్ తెలిపారు. ఏఈ రాజేష్, సూపర్వైజర్ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య ఎఫెక్ట్



## రొమ్ము కేన్సర్ పై అవగాహన

**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 3, మేజర్న్యూస్:** రొమ్ము కేన్సర్ పై అవగాహనకు గీతంలో "పింక్వాక్" మహిళలలో అవగాహన




ఉమెన్లీడర్స్ ఫోరమ్, గీతం రోటరాక్ట క్లబ్, గీతం స్టూడెంట్ లైఫ్ సంయుక్తంగా సోమవారం విశ్వవిద్యాలయం ఆవరణలో "పింక్వాక్" పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు ముఖ్యఅతిధిగా హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలో అధిక శాతం మహిళలు రొమ్ముకేన్సర్ బారిన పడుతున్నారని దీనికి సంబంధించి ప్రాథమిక దశలో లక్షణాల పై అవగాహన పెంచుకుని తక్షణమే వైద్యులను సంప్రదించడం ద్వారా కేన్సర్ను జయంచవచ్చునని తెలిపారు. జీవనశైలి, ఆరోగ్యపు అలవాట్లు ద్వారా రొమ్ముకేన్సర్ వంటివి దరిచేరవన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్కార్తిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ పింక్ వాక్లో పాల్గొన్న విద్యార్థులు రొమ్ముకేన్సర్పై అవగాహన కలిగించే బ్యానర్లు, పోస్టర్లు ప్రదర్శించారు.

## 13 వ వార్డు లో నిత్యావసర వస్తువుల పంపిణీ

**- కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ**

**ఆరిలోవ, నవంబర్ 3, మేజర్న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు లో గల



తుఫాను కారణంగా వేట నిషేధిత మత్స్యకారుల కుటుంబాలకు సహాయం నిమిత్తం కూటమి ప్రభుత్వం అందజేస్తున్న 50 కేజీలు బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, కూటమి నాయకులు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13వ వార్డు పరిధిలో 26 మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం ఆరు రకాల నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందని తెలిపారు. తుఫాను వలన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే చర్యలు తీసుకునీ , నష్ట నివారణ చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కి, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ కి ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వడిసెల శ్రీను,పిఐబాలరాజు,గణపతి, శ్రీను దాలినాయుడు, జ్యోతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జరజాపుపేట విద్యార్థులు



**నెల్లిమర్ల, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జరజాపుపేట ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 2న విజయనగరంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు ఎం మోహన్ కృష్ణ, ఎన్ గీత ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో నిర్వాహకులు వీరిద్దరినీ రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. అలాగే హర్షిణి అనే విద్యార్థిని స్టాండ్ బై ప్లేయరుగా ఎంపికైంది. ఈ నెల 7 నుంచి కర్నూలులో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని పీడీ మజ్జి తిరుపతిరావు తెలిపారు. విద్యార్థులను హెచ్ ఎం కామేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు.

## తండ్రిని హత్య చేసిన కుమారుడు అరెస్ట్



**బాడంగి, నవంబర్ 3 (మేజర్ న్యూస్) :** గొల్లాది గ్రామంలో తండ్రిని హత్య చేసిన మామిడి రాము(32)ని పోలీసులు అరెస్ట్ చేశారు. బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, బాడంగి ఎస్సై జె.తారకేశ్వరరావు బృందం కామన్నవలస జంక్షన్ వద్ద రామును విశ్వాసనీయ సమాచారం మేరకు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పట్టుకున్నట్లు బొబ్బిలి డిఎస్పీ భావ్యరెడ్డి, సిఐ కె నారాయణ రావు తెలిపారు. డీఎస్పీ వివరాల ప్రకారం రాము తండ్రి మామిడి సత్యం(62) మూడు సంవత్సరాలుగా పక్షవాతంతో మంచం పట్టి ఉండేవాడు. మద్యానికి బానిసైన రాము తరచూ డబ్బుల కోసం తల్లిని, భార్యను వేధించేవాడు. ఈనెల 1న డబ్బుల కోసం భార్యతో ఘర్షణకు దిగిన రాము, వాళ్లు ఘర్షణ పడుతుండగా మంచం మీద నుండి చూస్తున్న సత్యం నోరు రాకసైగలు చేసి ఆమె ను బయటకు వెళ్ళిపోమన్నాడన్న ఆగ్రహంతో మద్యం మత్తులో ఉన్న రాముమాంసం కత్తితో దాడి చేసి తండ్రిని హత్య చేశాడు. అనంతరం ఘటన స్థలం నుంచి పారిపోయిన రామును పోలీసులు గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఉపాధి కూలీలంతా ఈకేవైసీ చేసుకోవాలి



**రామభద్రపురం, నవంబరు 3.మేజర్ న్యూస్ :** ఉపాధిహామీ పథకం కూలీలంతా ఈకేవైసీ తప్పని సరిగా చేసుకోవాలని ఏపీవో గొల గాని త్రినాథరావు సూచించారు. మండల ఉపాధి కార్యాలయ ఎంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ దీనివలన వేతనదారుల పేమెంట్లు వారి ఖాతాలోకే వెళుతుందన్నారు. అలాగే ఈ ఏడాది మండలం లో 85 ఎకరాల్లో ఉద్యానవనాలు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పచ్చదనం పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. మామిడి, జీడి మొక్కలతో పాటు చెరువు గట్లుపై పనస, కొబ్బరి మొక్కల పెంపకం చేపడుతున్నామన్నారు. 33 శాతం పచ్చదనం పరిడమిల్లే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సీజన్లో కూడా ఎస్సీ, ఎస్టీ ఒంటరి మహిళలకు పనులు కల్పించడానికి కంపోస్టు పిల్స్, ఫారంఫాండ్స్ చేపడుతున్నామని తెలిపారు. ప్రతీరోజూ 3 వేల మంది కూలీలకు ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంట ఎన్నామని, ఈ కంపోస్టు ఫిట్స్ వలన బూగర్భ జలాలు పెంచడంతోపాటు వర్షపునీరు ఇంకించడం దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు.

# ఆప్యాయత.. అనురాగం.. ఆయనసొంతం

### – అంబరాన్నంటిన సంబరాలు – ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు పుట్టినరోజు వేడుకలు





**భోగాపురం, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** ఇంతింతై వటుడింతై అనే మాట బంగార్రాజుకు శత శాతం వర్తిస్తుంది. రాజకీయ చదరంగంలో ఆయనను అడ్డగించేందుకు ఎన్నో ఎత్తులు పై ఎత్తులు వేసినప్పటికీ దాటిగా సూటిగా వెళ్తూ నేడు రాజ కీయ రారాజుగా పేరు సంపాదించడం ఎంతైనా అభినందనీయం. సోమవారం భోగాపురం మండలం పోలిపల్లి లో నిర్వహించిన ఏపీ మార్ఖెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. జిల్లా నలుమూలల నుంచి పార్టీ అధినేతలు నాయకులు కార్యకర్తలు సైతం బంగారు రాజుకు అభినందనలు తెలిపేందుకు విచ్చేశారు.

మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుతో పాటు ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి, బేబీ నాయన, అదితిగజపతి, తదితర నాయకులు విచ్చేసి బంగార్రాజుకు దుస్సాలువాళ్ళతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో భాగంగా కాష్వి హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, సుమారు 5వేల మందికి పైగా భోజనాల ఏర్పాటు చేపట్టారు. ముందుగా కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, కర్రోతు రాజు, సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్, నీలాపు అప్పల రామిరెడ్డి, దాసరి అప్పలస్వామి, కోరాడ తాతారావు, పిడుగు తోటరావు, పూసపాటిరేగ జనసేన మండల పార్టీ అధ్యక్షులు జలపారి అప్పుడుదొర, పల్లంట్ల జగదీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్నాథ వలసలో తాగునీటి ట్యాంక్‌కి భూమి పూజ



**తెర్లాం, అక్టోబరు 3 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జగన్నాథ వలస గ్రామానికి చెందిన బి.సి.కాలనీలో తాగు నీరు ట్యాంక్ ఏర్పాటు కోసం సోమవారం భూమి పూజ చేసారు. జెడ్.పి.టి.సి.ప్రతినిధి గర్భాపు రామారావు మండల వైస్ చైర్మన్ ప్రతినిదులు చేపేన సత్య నారాయణ పెనుమత్స అప్పల రాజు స్థానిక సర్పంచ్ ప్రతినిధి గొందాల వెంకట రావులు సయుంక్తం గా భూమి పూజలో పాల్గొనగా కార్య క్రమం ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ తాగునీటి సమస్య ఆ కాలనీ వాసులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పదేపదే అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదు. ఎట్ట కేలకు సర్పంచ్ ప్రతినిధి వెంకట రావు పట్టువదలని విక్రమార్క నులా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు దృష్టికి తీసుకెళ్లి అతని కృషి మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) తో మాట్లాడి జెడ్.పి.నిధులనుంచి 5 లక్షలు రూపాలతో వాటర్ ట్యాంక్ ఏర్పాటుకు నోచుకుంది. అందుకు గ్రామస్థులు జెడ్.పి చైర్మన్ మజ్జి శ్రీనివాస రావుకు మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడులకు ఆ గ్రామస్థులు ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు మాజీ సర్పంచులు ఆర్.గణపతి రావు దేవర ఈశ్వర రావు బి.సి. కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 9న జిల్లాస్థాయి బాలల ఆహ్వాన నాటికలు పోటీలు



**విజయనగరం టౌన్, నవంబరు 3, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయ నగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాలల ఆహ్వాన నాటికల పోటీలను నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. గురజాడ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు, వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్రాదేవి లతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ 9వ తేదీ ఉదయం 9 గంటలకు గురజాడ పబ్లిక్ స్కూల్లో పోటీలు ప్రారంభమవుతాయని, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు 10వ తేదీ ఉదయం 9 గంటలకు నగదు బహుమతి ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు. నాటక పోటీలకు సమన్వయకర్తగా నంది పురస్కార గ్రహీత ఈపు విజయ్ కుమార్ వ్యవహరిస్తారని, న్యాయ నిర్ణీతలుగా కందుకూరి పురస్కార గ్రహీత పసుమర్తి సన్యాసిరావు, నంది పురస్కార గ్రహీత గెద్ద వరప్రసాద్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, ఏపీ గ్రంధాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి కళావతి, పాఠశాల కరస్పాండెంట్ ఎం.స్వరూప, డిమ్స్ రాజు, డివి సత్యనారాయణ, గ్రంధి రాజశేఖర్ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ దుర్మార్గం : బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, నవంబర్ 03: మేజర్ న్యూస్ :** పేదలకు అన్యాయం చేసేవారు ఎవరైనా సరే ఎదురిస్తాం, పేదల తరఫున రాజీలేని పోరాటం చేస్తాం అని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తూ సోమవారం బొబ్బిలి మండలం పక్కి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం వల్ల కలిగే నష్టాన్ని వివరించారు. ప్రజల కోసం వైఎస్ఆర్సిపి చేపట్టిన పోరాటానికి మద్దతుగా సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు విద్య వైద్యం దూరం చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీన్ని ఏమాత్రం సహించబోమన్నారు. పేద కుటుంబాల్లోనే విద్యార్థులు డాక్టర్ కల నెరవేర్చేందుకు జగన్మోహన్ రెడ్డి తన హయాంలో రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టారన్నారు.అందులో ఐదు కళాశాలలు పూర్తికాగా మిగతావి వివిధ దశల్లో ఉన్నాయన్నారు.

## హుండీ అపహరణ నిందితుల అరెస్ట్



**నెల్లిమర్ల, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపేట పరిధిలో ఉన్న శ్రీరమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో హుండీ పగల గొట్టి, నగదు అపహరించిన కేసులో నిందితులను నెల్లిమర్ల పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఆలయంలోని హుండీ పగలగొట్టి, అందులో నగదు దొంగిలించినట్లు ఇటీవల ఆలయ నిర్వాహకులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేశారు. కొత్తపేట గ్రామంలో ఇటీవల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సహాయంతో నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ 9 వేలు రికవరీ చేసినట్లు ఎస్ఐ గణేష్ తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కేసులను ఛేదించడంలో తమకు ఎంతగానో ఉపకరిస్తున్నాయని ఆయన చెప్పారు.

# కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకే కోటి సంతకాల సేకరణ..

**- వెల్లువలా వచ్చి సంతకాలు చేసిన విద్యార్థులు, ప్రజలు.**

**- కృతజ్ఞతలు తెలియజేసిన: కృష్ణ చైతన్య**



**నరసన్నపేట, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నరసన్నపేటలో చురుగ్గా సాగుతుంది. సోమవారం సోమవారం నరసన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వైయస్సార్ జంక్షన్ వద్ద చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల నుండి విద్యార్థుల నుండి విశేషమైన స్పందన కనబడింది. నిరుపేద కుటుంబాలకు వైద్య విద్యను దూరం చేసేలా కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కోటి సంతకాల కార్యక్రమంలో తామంతా భాగస్వాములు అవుతామని అందరూ స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారు. కూటమి ప్రభుత్వం తమ అనుయాయులకు అప్పగించడానికి ఈ విధానం అవలంబిస్తుందని ఈ విధానానికి తామంత వ్యతిరేకమని వారు సంతకాల ద్వారా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కోటి సంతకాల కార్యక్రమం అంతా తానై ముందుకు నడిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ఆరంగి మురళీధర్, ముద్దాడ బైరాగినాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు, జిల్లా పార్టీ వాణిజ్య



విభాగం అధ్యక్షులు కోరాడ చంద్ర భూషణ గుప్తా, పొందర సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజాపు అప్పన్న, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవికుమార్, మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పాగోటి గోవిందరావు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు దండి జయప్రకాష్, మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, సారవకోట మండల యువజన విభాగం అధ్యక్షులు కొండాల బాబురావు, రాష్ట్ర స్టూడెంట్ విభాగం సంయుక్త కార్యదర్శి కనపల అరవింద్, అటవీ శాఖ మాజీ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, మండల యువజన విభాగం ఉపాధ్యక్షుడు తోట భార్గవ్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పతివాడ గిరీశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయి ప్రసాద్, కార్యదర్శి పొట్నూరు పృథ్వీరాజ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు యాబాజీ రమేష్, మండల విప్ వైశ్యరాజు కేశవరాజు, ఎంపీటీసీలు నేతింటి రాజేశ్వరరావు, బోయిన బాలక్రిష్ణ, వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథం శర్మ, రఘుపాత్రని శ్రీధర్ (బుజ్జి) , మహిళా నాయకురాలు సవర శైలజ, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబ్జీ తోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.




## తుఫాన్ ప్రభావిత మత్స్యకారులకు ప్రభుత్వ సహాయం

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, రాజారాంపురం గ్రామంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతమైన మత్స్యకారులకు ఉచిత నిత్యావసర సరుకులు మరియు రేషన్ 374 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత వైసిపి పాలకులు ఐదేళ్ల మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమంపై నిర్లక్ష్యం చేశారన్నారు. మత్స్యకారులకు సబ్సిడీ వలలు, చేపల వేటకు ఇంజన్ బోట్లు, అందించామని గుర్తు చేశారు. గ్రామంలో రహదారి నిర్మాణానికి 43 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లు ఆధునిక దేవాలయాలు



**- కేంద్ర, రాష్ట్ర మంత్రులు**

**శ్రీకాకుళం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారు. సోమవారం నాడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి ఆయన కోటబొమ్మాళిలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా భోజనాన్ని వడ్డించి, అక్కడి వారితో కలిసి భోజనం చేసిన రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఈ బృహత్తర లక్ష్యం వల్లే నేడు ఇక్కడ భోజనం చేసే వారి కళ్లలో వెలకట్టలేని ఆనందం కనిపిస్తోందని చెప్పారు. అన్న క్యాంటీన్‌లో అందించే ఆహారం 5 స్టార్ హోటళ్లకు తీసిపోని నాణ్యత, పోషక విలువలతో ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గత సర్కారు అన్నదానానికి కూడా రాజకీయం అంటగట్టి, ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూసినప్పటికీ, తెదేపా శ్రేణులు నిరంతరాయంగా కొనసాగించాయని, టెక్కలి నియోజకవర్గంలో తమ కుటుంబం ఈ పథకాన్ని కొనసాగించిన సంగతిని గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పేదవాడికి మూడు పూటలా కడుపునిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించిందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి పేదవాడికి ?5కే నాణ్యమైన భోజనం అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ కనీస బాధ్యత అన్నారు. ప్రభుత్వం మారినప్పటికీ, సంక్షేమ పథకాలను నిలిపివేయకూడదనే విధానాన్ని తాము అమలు చేస్తున్నామని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 207 అన్న క్యాంటీన్లు చురుకుగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మంగళవారం నుండి ప్రతిరోజూ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తామని, భోజనం నాణ్యతపై ప్రజల అభిప్రాయం తెలుసుకొని, లోపాలు సరిదిద్ది దీనిని ఒక మోడల్ అన్న క్యాంటీన్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మంత్రులిద్దరితో పాటు కలెక్టర్ కూడా భోజనం వడ్డింపులో పాల్గొని, ప్రజలతో కలిసి భోజనాన్ని రుచి చూశారు. కేంద్ర, రాష్ట్ర మంత్రుల పర్యటనలో భాగంగా కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో వినతులను స్వీకరించారు. అనంతరం డీసీసీబీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి దిశగా వేగంగా దూసుకుపోతున్న కోటబొమ్మాళిని మోడల్ మండలంగా తీర్చిదిద్దుతామని, యాభై ఏళ్లకు సరిపడా అభివృద్ధి ఆలోచనతో ముందుకు వెళ్తున్నామని హామీ ఇచ్చారు. అలాగే, కొత్తమ్మ తల్లి ఆలయాన్ని కూడా రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. టెక్కలి నియోజకవర్గానికి రూ. 600 కోట్లతో మంచి నీటి పథకం, కోటబొమ్మాళిలో కొత్త డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, శ్రేణులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ కు 92 అర్జీలు



**శ్రీకాకుళం, అక్టోబరు 6 మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదికకు ఈ సోమవారం 92 ఫిర్యాదులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు సమస్యలు త్వరిత గతిని పరిష్కరించాలని ఆదేశించారు. పిర్యాదు లలో 92 అర్జీలు స్వీకరించగా ఇందులో రెవెన్యూ 40, మున్సిపల్ కార్పొరేషన్ - 11, పంచాయతీ రాజ్ 9, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-4, ఎపిఈపిడిసియల్-4, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్-6, హౌసింగ్ - 2, పౌర సరఫరాల శాఖ - 2, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్-2, నైపుణ్యాభివృద్ధి 2, మైన్స్ అండ్ జియాలజి, వక్ఫ్ బోర్డు, ఆర్టీసి, తదితరమైన శాఖలు ఒకొక్కొక్కటి చొప్పున స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో భారీ బిల్డింగులు..!

**- అనుమతిలేని నిర్మాణాలకు అధికారుల సహకారం.**

**- ప్రజా ఉపయోగకర కాలువలు, చేతి పంపులు నిర్వీర్యం..**

**- మేజర్ పంచాయతీలో విడ్డూరం...**





**నరసన్నపేట, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ మారుతి నగర్ జంక్షన్ సీఎంఆర్ పక్కన ప్రభుత్వ స్థలాలలో అనధికార నిర్మాణాలు జరుగుతున్నా పంచాయతీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు అంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా రాజకీయ పలుకుబడితో, అధికారుల సహకారంతో ఈ నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ కాలువ ఉన్న స్థలంలో నాలుగు అంతస్తుల భవనాల నిర్మాణం జరుగుతూ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రభుత్వ ఆస్తులను అక్రమముగా భవన నిర్మాణాల పేరుతో వినియోగించుకుంటున్నా రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.

**చేతిపంపు మాయం చేసిన అధికారులు :**

సీఎంఆర్ జంక్షన్ వద్ద ప్రజా ఉపయోగకరమైన, ప్రయాణికులు స్థానికులు త్రాగేందుకు లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన గ్రామపంచాయతీ ప్రభుత్వ చేతి పంపును ఒక ప్రైవేటు హోటల్ నిర్వహణ కోసం తొలగించి ఆ స్థలాన్ని హోటల్ యాజమాన్యానికి పార్కింగ్ ప్లేస్ నిమిత్తము అప్పగించడం రాష్ట్ర చరిత్రలో నరసన్నపేట పట్టణానికి దక్కింది. విలువైన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు అప్పగించడం పంచాయతీ అధికారుల పనితీరుకు నిదర్శనం. ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి అధికారులు తమదైన శైలిలో సహకరించడం వెనక రాజకీయ నాయకుల ప్రమేయం కూడా ఉందని, కొంతమంది అధికారులకు చేతుల తడిపి వ్యవహారాలను చక్కబెడుతున్నారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలో అందినంత దండుకుంటున్నారు.

**పంచాయతీ ఈవో వివరణ :** అక్రమ భవన నిర్మాణాలు విషయం పంచాయతీ ఈ. ఓ వద్ద ప్రస్తావించగా తాను ఈవోగా ఇక్కడకు రాకముందు బిల్డింగ్ నిర్మాణాలు జరిగిపోయాయని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఏ యు లో కెరియర్ ప్లానింగ్ డెవలప్మెంట్ సెంటర్

**- ప్రాథమిక అంశాలపై బలమైన అవగాహన కలిగి ఉండాలి**

**- భవిష్యత్తుపై నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలి**




**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కెరియర్ ప్లానింగ్ డెవలప్మెంట్ సెంటర్ (సిడిపిసి) ని సోమవారం ప్రారంభించారు. బీచ్ రోడ్ లోని ఏయు కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ సిడిపిసి కు సంబంధించిన వివరాలతో కూడిన బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆచార్యులు, విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఉద్యోగాల కల్పనలో ప్రాథమిక అంశాలలో పటిష్టమైన జ్ఞానం కలిగి ఉండటం ఎంతో కీలకంగా నిలుస్తుందని చెప్పారు. ఉద్యోగ కల్పన చేసే సంస్థల ఆలోచన విధానంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని, వీటికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను వృద్ధి చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు కోర్సులో చేరిన నాటి నుంచి భవిష్యత్తుపై ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రాథమికమైన సాంకేతిక అంశాలపై అవగాహన కలిగి ఉండటం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాలు, సరైన దృక్పథంతో సాగడం, నేర్చుకోవడానికి అనువైన మనస్తత్వం కలిగి ఉండటం, ఆసక్తికలిగిన రంగంలో పనిచేసేతత్వం, ప్రాజెక్టులలో చేరి అనుభవ పూర్వక జ్ఞానాన్ని పొందడం, విద్యార్థి తన సామర్థ్యాలకు అనువైన రంగాన్ని ఎంపిక చేసుకోవడం కెరియర్ ప్లానింగ్లో ఎంతో కీలకమని చెప్పారు. వీటిని పటిష్టంగా అనుసరించగలిగితే విద్యార్థులు తమ కెరియర్ ను ఉజ్వలంగా మలుచుకోగలరని చెప్పారు. దీనికోసం విభాగ పరిధిలో, క్లస్టర్ పరిధిలో, విశ్వవిద్యాలయ స్థాయిలో అనుసరించడానికి ఒక నిర్దిష్టమైన మార్గ నిర్దేశకాలను తయారు చేశామని చెబుతూ వాటిని వివరించారు. ఉద్యోగ నియామకానికి వెళ్లే సమయంలో విద్యార్థి మంచి సీజీపీఏ కలిగి ఉండడం, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటెన్షిప్ చేసిన అనుభవం ఉద్యోగ సాధనలో ఎంతో ప్రభావాన్ని చూపుతాయని అన్నారు. ఇంటర్వ్యూ జరిగే ప్రక్రియలో విద్యార్థి పూర్తిస్థాయి సామర్థ్యాలను సంస్థ పరిశీలిస్తుందని, అదే సమయంలో సంస్థ అవరాలకు అనుగుణంగా విద్యార్థులను మలుచుతుందని చెప్పారు. విద్యార్థులు తమ కెరియర్ ప్లానింగ్ ని వాయిదా వేయవద్దని సూచించారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేయడమే కాకుండా తాను ఏం కావాలనుకుంటున్నారో ఒక స్పష్టత కలిగి ఉండాలని చెప్పారు. రీజనింగ్, ప్రాబ్లం సాల్వింగ్ ఎబిలిటీ, కోడింగ్ అందరికీ అవసరమని వీటిపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. చదువుతోపాటు చేసే ఇంటర్న్ షిప్, విద్యార్థికి తాను ఏ రంగంలోకి వెళ్లాలో ఒక అవగాహనను కల్పిస్తుందని అన్నారు. సహ విద్యార్థులు, ఇతరుల ఒత్తిడికి, ప్రభావానికి గురి కావద్దని తనకు ఆసక్తి లేని రంగంలో ఇంటర్న్ షిప్ చేయడం, కెరియర్ ప్లానింగ్ చేసుకోవడం సరికాదని సూచించారు. నేడు స్టార్టప్, సాఫ్ట్వేర్, కోర్ జాబ్ అనే మూడు విభాగాలలో ఉద్యోగాలు లభిస్తున్నాయని మనం దేనికి సరిపోతామనేది విద్యార్థి తనను తాను ప్రశ్నించుకోవాలని అన్నారు. పరిశోధనల్లో ప్రాథమిక పరిజ్ఞానాన్ని సైతం కలిగి ఉండడం, మెరుగైన అవకాశాలను కల్పించే వారధిగా నిలుస్తుంద న్నారు. డిపార్ట్మెంట్ వారీగా ఒక ప్రత్యేకమైన క్యాలెండర్ రూపొందించి సిడిపిసి కార్యక్రమాలను పెంపొందిస్తామని అన్నారు. దీనిలో భాగంగా ఇండస్ట్రీ కాక్లేవ్, కోడింగ్, హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు తమ జీవితాన్ని, కెరియర్ ను మలుచుకోవాల్సిన అవసరాన్ని, దానికి అనువైన మార్గం తదితర అంశాలను విశదపరిచారు. ప్లేస్మెంట్ అధికారి వి.ఆర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్న్ షిప్లు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ఇంటర్న్ షిప్ చేసే సమయంలోనే విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కూడా సాధించడం జరిగిందని చెప్పారు. గడచిన మూడేళ్లలో ఉపాధి అవకాశాలు, గరిష్ట వేతనాలు కూడా గణనీయంగా పెరిగాయని ఇది ఒక సరికొత్త రికార్డుగా నిలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా సిపిడిసి విజన్, మిషన్ ను వివరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి. శశిభూషణరావు, ఏ. నరసింహారావు, జి. గిరిజా శంకర్, ఎం.వి.ఆర్ రాజు, కె. సీతామాణిక్యం, ఆర్. పద్మశ్రీ, డి.నగరాజ కుమారి, విభాగాధిపతులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర విశ్వ విద్యాలయం పెన్సింగ్ జట్టు ఎంపిక



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పెన్సింగ్ జట్టు ఎంపిక జరిగింది. పురుషులు, మహిళలు విభాగంలో ఎంపిక జరిగింది. ఈ పెన్సింగ్ పోటీలు నవంబర్ 5 నుంచి 10 వరకు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలు జరగ నున్నట్లు తెలిపారు. ఏ యూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, డిరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్ తెలిపారు. ఈ పోటీలు గురు నానాక్ యూని వర్సిటి లో జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఫీజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొఫెసర్ ఏ. పల్లవి, గెస్ట్ ఫ్యాకల్టి డాక్టర్ దిలీప్ పాల్గున్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం-2025 విద్యార్థి అసెంబ్లీ ఎంపిక లు



**ఆనందపురం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రాజ్యాంగ దినోత్సవం-2025 విద్యార్థి అసెంబ్లీ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి శాసనసభ్యుల ఎంపిక కార్యక్రమం భీమిలి నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఆనందపురం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఆనందపురం, పద్మనాభం, భీమిలి, చినగదిలి మండలాల విద్యాశాఖ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపిక కోసం విద్యార్థుల మధ్య క్విజ్ పోటీలు నిర్వహించగా, అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని భీమిలి నియోజక వర్గం తరపున విద్యార్థి శాసనసభ్యురాలిగా ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల విద్యాశాఖా ధికారులు,ఉపాధ్యాయులు,సిఆర్పిలు, విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పుస్తకాలు అందజేత

**- వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**



**ఆరిలోవ, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు శ్రీకృష్ణాపురం మండల పరిషత్ పాఠశాలలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, కూటమి నాయకులు చేతుల మీదుగా 40 మంది పిల్లలకు సెమిస్టర్ 2 పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ముత్యాలరావు, సచివాలయం సెక్రటరీలు, స్కూల్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జిరమణి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కన్న శ్రీను రమణమూర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెదగదిలి శివాలయంలో కార్తీక మాస పూజలు

**- మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్**



**ఆరిలోవ, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 12 వ వార్డు పెదగదిలి శ్రీ కృష్ణ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక సోమవారం ప్రత్యక పూజులో మహా విశాఖ నగర మాజీ మేయర్ శ్రీ హరి వెంకట కుమారి శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదలు స్వీకరించారు. అనంతరం మాజీ మేయర్ మాట్లాడుతూ కార్తీక సోమవారం పర్వదినాన కాశీ విశ్వేశ్వర పూజలో పాల్గొనటం చాలా ఆనందదాయకం. ఈ కార్తీక మాసం లో చేసే పూజలన్నీ సత్ఫలితాలు ఇస్తాయని అదే విధంగా ఆ మహా శివుడు అనుగ్రహం విశాఖ నగర ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు, మహిళలు, యువత, పాల్గొన్నారు.

## పెట్రోల్ కల్తీలో వాడే వైట్ కలర్ వేస్ట్ ఆయిల్ పట్టివేత



**పద్మనాభం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం లో రేవిడి పంచాయితీ రౌతులపాలెం గ్రామం సారిక కల్లాలలో పెట్రోల్, డీజిల్ లను కల్తీ తయారీలో వాడే వైట్ కలర్ వేస్ట్ ఆయిల్ అక్రమంగా నిలువ చేశారనే సమాచారం రెవెన్యూ అధికారులకు తెలియడంతో సి ఎస్ డి టి కె శ్రీనివాసరావు,విఆర్వో రఘునాథ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా సారిక పైడినాయుడు అనే వ్యక్తి వద్ద సుమారు 70 లీటర్ల వైట్ కలర్ వేస్ట్ ఆయిల్ ను స్వాధీనం చేసుకొని పద్మనాభం పోలీసు వారికి అప్పగించారు. పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని అన్నారు.



విశాఖ లో సూపర్ స్టార్ కృష్ణ,మహేష్ బాబు ఫ్యాన్స్ కు గట్టి షాక్ తగిలింది. జగదాంబ సెంటర్లో ప్రతిష్టించిన కృష్ణ విగ్రహాన్ని జీవీఎంసీ అధికారులు సోమవారం ఉదయం తొలగించారు. జనసేన నేతల ఫిర్యాదుతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జగదాంబ సెంటర్లో ఉన్న కృష్ణ విగ్రహాన్ని తొలిగించారు.దీనితో తమ అభిమాన హీరో విగ్రహం తొలగించడంతో స్థానిక అభిమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.జనసేన చోటమోట నేతల అతి ఉత్సాహం తో ఇలా చేసారని కృష్ణ ఫ్యాన్స్ మండిపడ్డారు. ప్రస్తుతం ఈ హీరో కృష్ణ విగ్రహం తొలగింపు వివాదం రాష్ట్రంలో సంచలనంగా మారింది.




## 'అన్నపూర్ణ అక్షయపాత్ర' సేవలు ద్వారా లక్ష మంది కి పైగా పేద ప్రజలకు ఆకలి తీర్చింది

: స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, నవంబరు 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో సేవలందిస్తున్న న్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదానం కార్యక్రమం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఈ సంస్థ ద్వారా పేదలకు అందించిన ఉచిత భోజనాల సంఖ్య లక్ష ప్లేట్లు దాటింది. ఈ శుభసందర్భంగా స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ , డాక్టర్ సువర్ణ స్వయంగా అన్నదానంలో పాల్గొన్నారు. తమ కుమార్తె నిహిత పుట్టినప్పటి నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు విజయ్ తెలిపారు. లక్ష ప్లేట్ల అన్నదానం పూర్తి కావడం వెనుక మరిడమ్మ తల్లి, శివపార్వతుల ఆశీస్సులు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం దేవుడి సంకల్పంతోనే నడుస్తోందని, తాము ఎన్నడూ డబ్బు రూపంలో విరాళాలు అడగలేదని అని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం కాబట్టి, భోజనం చేసే ముందు ప్రతి ఒక్కరూ ప్రార్థన చేయాలని కోరుతామని తెలిపారు. అన్నం పెట్టడంలో లభించే సంతృప్తి మరెక్కడా దొరకదని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం అన్నదానమే కాకుండా, గతంలో ఉచిత మెడికల్ క్యాంపు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపు ద్వారా సుమారు 1200 మందికి పైగా రోగులకు ఉచిత చికిత్స, రక్తదాన శిబిరం, మరియు ఖరీదైన వైద్య పరీక్షలు ఉచితంగా అందించినట్లు గుర్తు చేశారు. పెద్ద చెరువులో ట్యాంక్ బండ్ ఏర్పాటుతోపాటు శివపార్వతుల విగ్రహాలను రానున్న రోజుల్లో ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నర్సీపట్నం ప్రజానీకం ఆశీర్వదించి, ఈ సేవా కార్యక్రమాలను ఇలాగే ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీను, 24 వ వార్డు కౌన్సిలర్ ధనవిరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి సమీపంలో కొక్కిరాపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

– రోడ్డు ప్రమాదం జరిగిన చోటుకు మంత్రి అనిత ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ చేరుకున్నారు



**అచ్చుతాపురం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆటో టాటా ఏసీ ఢీకొన్న సంఘటనలో పలువురు గాయాలు.రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మంత్రి అనిత కాన్వాయ్ వాహనాల్లో క్షతగాత్రులు సమీప ఆసుపత్రులకు తరలింపు.క్షతగాత్రులను చూసి చలించిపోయిన మంత్రి అనిత. ఎమ్మెల్యే. సుందరపు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించిన హెూం మంత్రి అనిత. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆటోసేటాటా మ్యాజిక్ వాహానాలు ఢీ కున్నాయి. క్షతగాత్రులను వాహనాల్లో ఎక్కిస్తున్న హెూం మంత్రి అనిత ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న హెూం మంత్రి అనిత. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ క్షతగాత్రులకు ధైర్యం చెబుతున్న హెూం మంత్రి అనిత. స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దగ్గర ఉండి వైద్యసేవలు పర్యవేక్షిస్తున్న మంత్రి అనిత. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు హెూం మంత్రి అనిత ఎమ్మెల్యే ఆదేశం.

# పరిశ్రమల ఏర్పాటుకు బహిరంగ ఆహ్వానం

- త్వరితగతిన అనుమతులు ఇవ్వాలి
- దేశాభివృద్ధికి పరిశ్రమలు దోహదపడతాయి
- సీఎస్సార్ ను ప్రధాని అమల్లోకి తెచ్చారు
- విశాఖ స్టీల్స్ ప్రైవేటీకరణ చేసే ఉద్దేశం లేదు
- కేంద్ర భారి పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ





**అనకాపల్లి, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** నూతన పరిశ్రమల ఏర్పాటుతో జీవనోపాధి పెరగడంతో పాటు ప్రాంతం అభివృద్ధి తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందని కేంద్ర భారి పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెం వద్ద సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్ వారి గ్రైడింగ్ యూనిట్ ను సోమవారం ఆయన హాజరై ప్రారంభించారు. అనంతరం పరిసరాలను పరిశీలిస్తూ యూనిట్ పరికరాలు, తయారి విధానాలను అడిగి తెలుసుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ ఎన్సీఎల్ ఇండస్ట్రీస్ అంటేనే నమ్మకానికి, నాణ్యతను మారుపేరని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్ సీ ఎల్ ఇండస్ట్రీస్ మూడవ యూనిట్ విశాఖలో ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని, ఉత్తరాది ప్రాంతంలో ఎర్పాటు చేయడం ఈ ప్రాంత సిమెంట్ అవసరాలు తీరడంతోపాటు సుమారు 300 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని, ఇప్పటికే ఎన్సీఎల్ కంపెనీ అధిక మొత్తంలో ట్యాక్స్ కడుతుందని, ఈ యూనిట్ ఏర్పాటుతో ఏటా 60 కోట్లు వరకు అదనంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతోందన్నారు. పరిశ్రమల ఎర్పాటు వలన ఉపాధి, ప్రాంతాల అభివృద్ధితో దేశాభివృద్ధి చెందుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసే వ్యక్తులకు బహిరంగ ఆహ్వానం ఇస్తున్నామని, అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఇటీవల నక్కపల్లి మండలంలో మిట్టల్ స్టీల్స్ ఏర్పాటుకు ఏడాదిన్నర కాలంలో అన్ని అనుమతులు మంజూరు చేశామని డిసెంబర్ నెలలో ప్రారంభంకానుందని, రాష్ట్రంలోనే ఎక్కువ సామర్ధ్యంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉండేదని, నేడు అంతకన్నా ఎక్కువగా 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మిట్టల్ స్టీల్స్ వస్తుందని అన్నారు. అలాగే విశాఖ స్టీల్స్ ప్రైవేట్ పరం చేసే ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్స్ ప్రైవేట్ చేతులకు అప్పగించే ఉద్దేశం ఉంటే రూ.11,400 కోట్ల ప్యాకేజీ ఎందుకు ఇస్తామని ప్రశ్నించారు. నష్టాల్లో ఉన్న కంపెనీలను సాధారణంగా కేంద్రం నడపదని, అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రజల సెంటిమెంట్ను గౌరవిస్తున్నామని పేర్కొన్నారు. కొందరు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు కలిగిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో సీఎస్సార్ నిధులను ప్రధాని నరేంద్రమోడీ అమల్లోకి తీసుకువచ్చారని, 2014లో 11 వ స్థానంలో ఉన్న జీడీపీను ప్రధాని ఇటీవల 4వ స్థానంలోకి, త్వరలో 3వ స్థానానికి తీసుకురావడం జరుగుతోందని, జీడీపీ అభివృద్ధి ప్రోత్సాహకాలు పరిశ్రమలకు అందించడం ద్వారా సాధ్యమని అన్నారు. ఈనెల 13,14,15 తేదీల్లో విశాఖలో సబ్మిట్ నిర్వహించనున్నారని ఆయన తెలిపారు. ఎన్సీఎల్ వైస్ చైర్మన్ రవి మాట్లాడుతూ అత్యాధునిక జర్మన్ టెక్నాలజీతో ధుమ్ము, ధూళి లేని ప్రశాంత వాతావరణంలో సిమెంట్ ఉత్పత్తి చేయడం జరుగుతోందన్నారు. ఇంతవరకూ సంస్థ 3వేల కోట్లకు పైగా వార్షిక టర్నోవర్ ను, 160 కోట్లకు పైగా వార్షిక నికర లాభాలను ఆర్జిస్తుందని, 3000 మందికి పైగా ఉద్యోగులు కలిగి ప్రతీ సంవత్సరం 600 కోట్లకు పైగా పన్నుల రూపంలో దేశ ఖజానాకు చెల్లిస్తుందని అన్నారు. నేడు ఈ కొత్త యూనిట్ ద్వారా మరో 60 కోట్ల వరకూ పన్నులు అదనంగా చెల్లిస్తామని, 300 మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పించన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీఎల్ చైనా పర్సన్ రేణు చల్లు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్, విశాఖ పట్టణ అధ్యక్షుడు పరశురామ రాజు, స్థానిక బీజేపీ నాయకులు, ఎన్సీఎల్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు
- పి జిఆర్.ఎస్.కు 292 అర్జీలు

: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 03, మేజర్‌న్యూస్:** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అర్జీలను పరిష్కరించాలని అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ఇంచార్జి డి అర్యో ఎస్. వి ఎస్ సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. లో 292 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, డ్వామా పథక సంచాలకులు పూర్ణిమ దేవి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామరావు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హైమవతి, జిల్లా సర్వే మరియు భూ రికార్డు ల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# పార్వతీపురం / మన్యం జిల్లా

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడండి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా పాలకొండ అన్నవరం శివాలయంలో ఏర్పాట్లను సబ్ కలెక్టర్ గారు పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, తాగునీరు, శానిటేషన్ మరియు ఇతర సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఒకేసారి ఎక్కువ మంది భక్తులను దర్శనానికి అనుమతించకుండా, దర్శనాలు సజావుగా సాగేందుకు రెవెన్యూ మరియు పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈయన తో పాటు ఎస్సై ప్రయెగమూర్తి, ఆలయ ఇఓ శివాకేశవ, ఆర్ ఐ మహేష్, ఆలయ అర్చకులు వున్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

### – రెవిన్యూ సమస్యలకు అత్యంత ప్రాధాన్యత – సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం


### – సమస్య పరిష్కారంతో అర్జీదారులు సంతృప్తి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, నవంబర్ 3 : మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్ ) ద్వారా అందిన వినతుల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. రెవిన్యూ సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్ హితవు పలికారు. సమస్యల పరిష్కారంతో అర్జీదారులు సంతృప్తి చెందాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కారాదని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కాగా రెవిన్యూ క్లినిక్ ద్వారా అందిన దరఖాస్తులలో కొన్ని వివరాలు ఇలా... జంఝావతి రిజర్వాయర్ ప్రాజెక్ట్ నందు ముంపుకు గురైన బంజుకుప్ప గ్రామ నిర్వాహితులకు మిగిలిన భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయో రీ సర్వే చేసి పట్టాలు మంజూరు చేయాలని నిర్వాసితులు దరఖాస్తు అందజేశారు. పార్వతీపురం మండలం గంగాపురం గ్రామానికి చెందిన టి.శ్రీరాములు నాయుడు అర్జీ అందజేస్తూ తన భూమి ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారుల నుంచి కాపాడి తన భూమిని నాకు అప్పగించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. సాదారణ దరఖాస్తులు ఇలా... పార్వతీపురం మండలం బొడ్డవలస నుంచి కొందరు గ్రామస్తులు అర్జీని అందజేస్తూ గ్రామం యొక్క మురుగునీరు బొడ్డవలస ఎం.పి.పి పాఠశాల ఆవరణలో నిల్వ ఉంటుందని, కావున నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించి గ్రావెల్ వేయాలని కోరారు. తమ ఇంటి ఆవరణలో మురికి కాలువను శుభ్రపరచక పోవడంతో విష జ్వరాల బారిన పడుతున్నామని, కావున మురుగునీటి కాలువను శుభ్రం చేయించాలని పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామానికి చెందిన జి.అప్పలనరసమ్మ దరఖాస్తును అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతపై అవగాహన





**పాచిపెంట, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతపై పోలీస్ శాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. మార్చి 8వ తేదీ నుండి దిశ యాప్ బదులుగా శక్తి యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో మహిళపై మరియు విద్యార్థులపై జరుగుతున్న దాడులను అరాచకాలను దృష్టిలో పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతకు మరింత భరోసా కనిపిస్తూ, రక్షణ కల్పించడం జరుగుతుంది. మహిళ భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ ను అందుబాటులోకి తేవడం జరిగింది. మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు, మహిళలకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శ్రీరాములు, హెచ్‌సి సీతయ్య తెలిపారు. మహిళలు విద్యార్థులు ప్రతి ఒక్కరూ తమ యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద మరియు అత్యవసర పరిస్థితులలో తక్షణ సహాయం కొరకు శక్తి టీం బృందాలు సభ్యులను సంప్రదించే విధంగా ఉండాలని సూచించారు. విస్తృత స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాల లో శక్తి బృందాలు సందర్శించి శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాముఖ్యతను అలాగే శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర వివరాలు గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ నజియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా పోలీసులు ఏ సరస్వతిలు పాల్గొన్నారు.

## ఎన్‌పిసిఎల్ కంపెనీ సేవలు ప్రశంసనీయం

### – నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం బీ నవంబర్ 03 మేజర్ న్యూస్ :** ఎన్‌పీసిఎల్ కంపెనీ పార్వతీపురం నియోజకవర్గానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. ఎన్ సీపి ఎల్ కంపెనీ, కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పార్వతీపురం నియోజకవర్గానికి గతంలో నాలుగు అంబులెన్సులు మంజూరు చేసిందని గుర్తు చేసారు. తాజాగా పార్వతీపురం నియోజకవర్గానికి నాలుగు, పాలకొండ నియోజకవర్గానికి రెండు అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసిందని చెప్పారు. వెంకంపేట, ఎం.ఆర్.నగరం పెదమరికి, పుట్టూరు నూతన భవనాలకు శంఖు స్థాపనలు కూడా చేసుకున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఆ సంస్థ మేనేజరు ఆంధ్రాకు చెందిన వారు కావడంతో పార్వతీపురం నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని అందుకు ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది కూడా అవకాశం ఉంటే కార్పోరేట్ సామాజిక బాధ్యతగా పార్వతీపురానికి సాయం అందించాలని ఎన్ సీ పిఎల్ యాజమాన్యానికి ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్‌లు ధరించి రోడ్డు ప్రమాదాలుకు దూరంగా ఉండండి : ఎస్ఐ అమ్మన్న రావు



**సీతంపేట నవంబర్ 3మేజర్ న్యూస్ :** హెల్మెట్‌లు ధరించి రోడ్డు ప్రమాదాలుకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక అడ్వాన్చర్ పార్కు వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు పట్ల గౌరవంగా మెలగాలన్నారు. గంజాయి, నాటు సారా, మద్యం వంటి వాటికి రవాణా కు పాల్పడరాదనీ, సైబర్ నేరాలుకు దూరంగా ఉండాలని యువతకు, మహిళలుకు ఎస్ ఐ అమ్మన్న రావు ఉద్బోదించారు

## ఐటిడిఏ గ్రీవెన్స్‌కు 123 వినతులు



**సీతంపేట నవంబర్ 3 మేజర్ న్యూస్ :** ప్రతీ సోమవారం సీతంపేట ఐటిడిఏలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీగా వినతులు వచ్చాయి. 123 మంది గిరిజన ప్రజలు హాజరై తమ వ్యక్తిగత సమస్యలపై వినతులు సమర్పించారు. కొత్తగూడ గ్రామానికి చెందిన ఆరిక రమణమ్మ ఇల్లు నిర్మించుకొనుటకు పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.

టిటుకుపాయి గ్రామానికి చెందిన శ్యామలరావు వరద గోడ నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. గేదెలగూడ గ్రామానికి చెందిన బిడ్డిక సలోమి పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు. నల్లరాయిగూడ గ్రామానికి చెందిన రవి తనకు అటవీ పట్టా మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అంబలగండి గ్రామానికి చెందిన గేదెల కుష్టయ్య పత్తి పంట నష్టపరిహారం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. గంగమ్మపేట గ్రామానికి చెందిన ఆనందరావు కరెంటు స్తంభాలను మార్చాలని వినతిపత్రం సమర్పించారు. ముకుందాపురం గ్రామానికి చెందిన లోకేశ్వరి తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొండ భీమునిపేట గ్రామానికి చెందిన దలబెహర తమ గ్రామానికి త్రాగునీటి సౌకర్యం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. మూర్తికాడిగూడ గ్రామానికి చెందిన సుశీల మేకల లోన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఉల్లిమానుగూడ గ్రామానికి చెందిన సవర గంగారావు చీపురుపల్లి జంక్షన్ నుండి బుల్లిమానుగూడ వరకు రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. చింతాడ గ్రామానికి చెందిన సవర రామారావు సీతంపేట ఏరియా ఆసుపత్రి నందు సెక్యూరిటీ గార్డు ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. కింద్రువాడ గ్రామానికి చెందిన పెద్దబాపయ్య పవర్ వీడర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. పెద్దలంబ గ్రామానికి చెందిన శ్రీరాములు చేప పిల్లలు పంపిణీ చేయాలని మనకి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఈఈ రమాదేవి, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, డీఈ నాగభూషన్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్క్ తీసుకొచ్చి గిరిజన ప్రజల జీవితాలు నాశనం చేయొద్దు



**రామభద్రపురం.మేజర్ న్యూస్ :** మిర్తి వలస పంచాయితీ కొట్టెక్కి రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి కాకర్లవలస ,పుల్లేరు గుడ్డి వలస లో గిరిజన ప్రజలు సాగు చేస్తున్నటువంటి భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి. ఎంఎస్ఎమ్ఈ పార్క్ అనే పేరుతో మేము సాగు చేసుకుంటున్నా భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయం .అభివృద్ధి పేరుతో గిరిజన కుటుంబాల జీవితాలు రోడ్డుపై పడి వేయవద్దని సిపిఎం పార్టీ ఖండిస్తుంది .వారి సాగు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి. కొండకేంగువ, తంగేడు గుడ్డి వలస ,జీలుగు వలస గొల్లలపేట, జోగేంద్ర వలస లో గిరిజనులు దళితులు సాగు చేసే భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని, కాకర్లవలసలో సాగు చేసే పోడు భూములు సర్వే నంబర్ 537 (పాతది) కొత్త సర్వే నంబర్ 777 లో ఎం ఎస్ ఎం ఈ పార్క్ రద్దు చెయ్యాలి. కొండకేంగువ లో సుమారు 20 ఎకరాలు రాంబాబు అనే వ్యక్తి సర్వే నంబర్ 96-102 కబ్జా చేశారు. గొల్లలపేట సర్వే నంబర్ 210 (20 ఎకరాలు) డిమానిస్ట్ కబ్జా చేశారు. వెంటనే ఈ భూములు పేద దళిత గిరిజనులకు పంచి పెట్టాలని సిపిఎం పార్టీ నాయకులు బలస శ్రీను డిమాండ్ చేశారు. మన్యం జిల్లా పార్వతీపురం డివిజన్ మర్రి. శ్రీనివాసరావు గారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకులు లెంక. ఎర్రం నాయుడు. లక్ష్మణ, తౌడమ్మ, గంగరాజు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కోటి సంతకాలతో కోటి ఆశలు



**భోగాపురం, నవంబర్ 3: మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ విజయవంతంగా జరుగుతుందని రాజాపులోవ సర్పంచ్ కిలారి స్వప్న, మాజీ ఎంపిటిసి కిలారి వెంకటరమణ అన్నారు. సోమవారం రాజాపులోవ పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లిమర్ల మాజీ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు, భోగాపురం ఎంపీపీ ప్రతినిధి ఉప్పాడ సూర్య నారాయణ రెడ్డి సూచనలు మేరకు మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈగల నర్సమ్మ, వార్డు సభ్యులు లొడగల రాజు, కిలారి రాము, బోయి సంతోష్, గురుస్వామి కిలారి ఈశ్వరావు, చందక గౌరిశంకర్, గజినీ, హరికృష్ణ, జిగిలి అప్పలరాజు, అప్పలనారాయణ, జగన్ భవాని,కె సంజీవ్ రావు, కిలారి గోపి,చందక పైడి నాయుడు, రంగపు అప్పలనాయుడు, శివ కృష్ణ, జిగిలి గౌరిశంకర్,ఆదికృష్ణ, బట్టా సత్యనారాయణ, బర్ల రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పంచగవ్య తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, నవంబర్ 3, మేజర్ న్యూస్:** బాడంంగి గ్రామంలో రైతుల సమక్షంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై. సత్యనారాయణ, ఐ సి ఆర్ పి టీ. రామలక్ష్మి రైతులకు పంచామృతంతో పంచగవ్యాన్ని సామూహికంగా తయారు చేసి అవగాహన కల్పించారుపంచగవ్య తయారీలో 5 కిలోల ఆవు పేడ, పావు కిలో నెయ్యి, 20 లీటర్ల పంచామృతం, 3 లీటర్ల ఆవు మూత్రం, 15 అరటిపండ్లు ఉపయోగించి 15 రోజులపాటు కుళాయించాలి. తయారైన ద్రావణాన్ని వరి పంటలో ఐదు లీటర్లు 100 లీటర్ల నీటిలో కలిపి, ఇతర పంటల్లో మూడు లీటర్లు ఎకరాకు పిచికారీ చేయవచ్చు అని చెప్పారు పంచగవ్య వాడకంతో మొక్కల పెరుగుదల మెరుగుపడి, గింజల నాణ్యత, బరువు పెరుగుతాయి. పూత, పింజా రాలకుండా తోట పంటలకు మేలు చేస్తుంది. ఈ ద్రావణం మూడు నెలలపాటు నిల్వ ఉంచుకోవచ్చు అని తెలిపారు.

## తుఫాన్ సందర్భంగా రైతులు నుంచి
# నష్ట పరిహారం వివరాలు సేకరణ



**బొబ్బిలి, నవంబర్ 03: మేజర్ న్యూస్ :** మండలంలోని పెంట గ్రామంలో మెంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలను రైతులు నుంచి సేకరించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.ఈ మేరకు సోమవారం ఎన్యూమరేషన్ చేసిన పిదప ... సామాజిక తనిఖీ మరియు గ్రామ సభను పంట నష్టం జరిగిన గ్రామాల్లో నిర్వహించడం జరిగినది. ఏ విధముగా పంట నష్ట పరిశీలన చేయడం జరిగినది ఉన్న నియమ నిబంధనలను రైతులకు చదివి వినిపించి ఏమైనా ఫిర్యాదులు గాని గ్రీవెన్స్ ఉంటే తీసుకోవడం జరిగినది. ఈ మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంట వివరాలు బొబ్బిలి మండలంలో వరి 19.38 హెక్టార్లు, మొక్క జొన్న 6.18 హెక్టార్లు ప్రతి పంట 1.32 హెక్టార్లో నష్టపోవడం జరిగినది మొత్తముగా 26.87 హెక్టార్లలో 96 మంది రైతులను గుర్తించడం జరిగింది.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు హేమశ్రీ

## స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ కనపరిచిన శ్రీ సాయి నారాయణ స్కూల్ విద్యార్థిని



**భోగాపురం, నవంబర్ 3: మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి పోటీల్లో అండర్ 14 క్రికెట్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన హేమశ్రీని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉమెన్స్ వరల్డ్ కప్ కైవసం చేసుకున్న ఇండియా టీం ను ప్రేరణగా తీసుకొని భోగాపురం శ్రీ సాయి నారాయణ స్కూల్ విద్యార్థిని జిల్లాస్థాయి ఎంపికలు తనదైన సత్తా చాటింది. ఈనెల 6 నుంచి 10 వరకు గుంటూరు జిల్లాలో జరిగే అండర్ 14 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు వెళ్లనుంది. తమ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శివ ప్రసాద్ తర్ఫీదు తో రాష్ట్ర స్థాయికి ఎంపిక అవడం సంతోషించదగ్గ విషయమని పాఠశాల డైరెక్టర్ టి.సుధీర్ అన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ప్రజాదరణ



**బాడంగి, నవంబర్ 3 (మేజర్ న్యూస్) :** మార్కెట్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ప్రజాదారణ ఎక్కువగా ఉన్నాది అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌లో ఆకు కూరలు, కాయగూరలు, మిల్లెట్స్ (సిరిధాన్యాలు) వంటి ప్రకృతి పద్ధతిలో పండించిన ఉత్పత్తులను విక్రయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. రామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు, మాజీ సర్పంచ్ బొత్స ఆదినారాయణ, ఎల్-వన్ వై. ఈశ్వరరావు, ఐసీఆర్పీలు అన్నపూర్ణ, భవాని, లీడ్ ఫార్మర్ ధనలక్ష్మి పాల్గొన్నారు. ఎంపీడీవో ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ ు "ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు ఆరోగ్యకరమైన పంటలు పండించడంతో పాటు ఆర్థికంగా కూడా లాభపడుతున్నారు. ఈ విధమైన కార్యక్రమాలు రైతులను ప్రోత్సహించడమే లక్ష్యం" అని తెలిపారు.

## పదోతరగతి పరీక్షా కేంద్రాల వసతులను
# పరిశీలించిన విద్యా అధికారులు




**బాడంగి, నవంబర్ 3 (మేజర్ న్యూస్) :** మార్చి నెలలో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి బాడంగి మండలంలోని జెడ్పీ హైస్కూల్ బాడంగి, రాజేరు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వసతులను జిల్లా విద్యాశాఖ అధికారుల బృందం సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు జరిగేలా తరగతి గదుల్లో డెస్క్–బెంచీలు, లైటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రతా ఏర్పాట్లు, ప్రశ్నాపత్రాల రవాణా కేంద్రం, ఇన్విజిలేటర్ బాధ్యతలు, విద్యార్థుల సీటింగ్ వ్యవస్థ తదితర అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు.పరీక్షా సమయంలో పారదర్శకత, రక్షణ చర్యలు, క్రమశిక్షణ పాటించేందుకు తగిన సూచనలు సిబ్బందికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఈబీ కార్యదర్శి సన్యాసిరాజు, బాడంగి ఎంఈఓ రాజేశ్వరి, బొబ్బిలి ఎంఈఓ వాసు, బాడంగి హెచ్ఎం దత్తి సత్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ క్రీడలకు పాలకొండ విద్యార్థి ఎంపిక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణానికి చెందిన యామల అభిషేక్ కుమార్ జాతీయ క్రీడాలకు ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లా పలమనేరులో నిర్వహించిన వాలీబాల్ స్టేట్ మీటులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత నెల 31వ తేది నుండి నేటి వరకు జరిగిన అండర్ 19 వాలీబాల్ టోర్నీమెంట్ లో పాలకొండ నగర పంచాయతీ కస్పా వీధికి చెందిన కథనం పేపర్ ఎడిటర్ యామల ఈశ్వరరావు కుమారుడు యామల అభిషేక్ కుమార్ జాతీయ క్రీడలకు ఎంపిక అయ్యారు. ఈ వాలీబాల్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి మధ్యప్రదేశ్ లో జరగనున్న వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గతంలో డాక్టర్ సి ఎల్ నాయుడు స్కూల్, పెద్దకాపువీధి జడ్పీ హైస్కూల్‌లో చదువుకుంటూ నేటి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడలు సాధించారు. అభిషేక్ ప్రస్తుతం విశాఖపట్నం వాలీబాల్ సాయి అకాడమీలో ఉంటూ శిక్షణ పొందుతున్నారు. విశాఖపట్నం ఏవిఎన్ జూనియర్ కాలేజీలో చదువుతూ వాళ్ళ తరఫున వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ పోటీలకు ఎంపిక అయిన అలాగే గోల్డ్ మెడల్ సాధించిన అభిషేక్‌ను పాలకొండ వ్యాయామ ఉపాధ్యాయులు వడమ పుష్ప నాధం, ఎస్.వెంకట రమణ, రాములు, పద్మరాజు, ఉపాధ్యాయులు అభినందించారు. వీళ్ళతోపాటు క్రీడా అభిమానులు పట్టణ ప్రముఖులు అభినందించారు.

# ప్రభుత్వ వైద్య విద్య పేద ప్రజలకు అందడానికి జగన్ కృషి చేశారు



**గుర్ల, నవంబర్3, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య విద్య ను పేద ప్రజలకు అందజేయడానికి నాటి ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తే నేడు కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసి పేద ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తుందని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి కేవీ సూర్యనారాయణ రాజు(పులి రాజు)తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం లవిడాం,పెద బంటుపల్లి, రౌతుపేట గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిరాజుగా మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత,మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, వైద్య విద్యను గ్రామీణ ప్రాంతాలకు చేరువయ్యేలా కృషి చేస్తే నేడు కూటమి నేతలు కుట్ర, కూతంత్రాలతో ప్రైవేట్ పరం చేయడం దారుణమన్నారు. ఆ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటిసంతకాల సేకరణ చేపడుతున్నామన్నారు. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు మాట్లాడుతూ వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా గ్రామాలలో కమిటీలు, అనుబంధ విభాగాలు నియామకం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ లాభాల దిశగా నడిపిస్తే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వైపు నిలబడి ప్రజా హక్కులను కాపాడడానికి పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాలను గవర్నర్‌కు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శీర అప్పలనాయుడు,బెల్లాన బంగారునాయుడు,వైస్ ఎంపిపి తోట తిరుపతరావు,రాష్ట్ర ఆర్టిఐ వింగ్ కార్యదర్శి కెంగువ మధుసూదన్ రావు, జమ్ము స్వామినాయుడు, లండ కాము నాయుడు ఆయా గ్రామ సర్పంచ్ఎంపీటీసీలు నేతలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లకు రూ.8.23 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది

## – ఫండ్ క్లియరెన్స్‌కు నిధి పోర్టర్‌లో అఫ్ లోడ్ : నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య వెల్లడి



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 3: మేజర్ న్యూస్ :** విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో కాంట్రాక్టర్లకు 8.23 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, ఈ మేరకు నిధి పోర్టర్ లో ఫండ్ క్లియరెన్స్ కావాల్సి ఉందని కమిషనర్ పల్లి నల్లనయ్య వెల్లడించారు. నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నుద్దేశించి కమిషనర్ నల్లనయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు.

గత రెండు నెలలుగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో విజయనగరం నగరపాలక సంస్థ నిధి వర్క్స్ పోర్టల్ లో మొత్తం 108 బిల్లులకు సంబంధించి 12 కోట్ల 27 లక్షల రూపాయలు అఫ్ లోడ్ చేశామని చెప్పారు.

ఇందులో 28 బిల్లులకు సంబంధించి 3.40 కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపులు జరిగాయన్నారు. అలాగే 68 బిల్లులకు సంబంధించి 8 కోట్ల 23 లక్షల రూపాయల నిధి పోర్టల్లో ఫండ్ క్లియరెన్స్ కావాల్సి ఉందని చెప్పారు. మరో 12 బిల్లులకు సంబంధించి 64 లక్షల 56 వేల రూపాయలు అకౌంట్ సెక్షన్‌లో నిధి పోర్టల్‌లో అఫ్ లోడ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ విషయాలను కాంట్రాక్టర్లు ఆయన కోరారు.

## ఖైదీలకు చట్టం పై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి : జిల్లా న్యాయ సేవాదికారి సంస్థ కార్యదర్శి కృష్ణ ప్రసాద్



**బొబ్బిలి, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం భబిత ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్ బొబ్బిలి సబ్ జైలును సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసినారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. వీరికి పలు చట్టాలపై అవగాహన కల్పించారు ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించ రాదని సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను గూర్చి తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల విపక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపర్డెంట్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు. జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని భోజనశాలను పరిశీలించారు. మరియు స్టోర్ రూమ్ సందర్శించి వంట సరుకులను పప్పు దినుసుల ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ అకస్మిక తనికి తనిఖీలో భాగంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్, సబ్ జైలు సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## పత్రికా రంగానికి వన్నె తెచ్చిన సీనియర్ పాత్రికేయుడు కిల్లాన మృతి తీరని లోటు : ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, నవంబర్ 03, మేజర్ న్యూస్ :** అలుపెరుగని వీరులు తండ్రీ కొడుకులు" అనే హెడ్ లైన్‌ని కిల్లాన. మోహన్ బాబు మాష్టారు మరియు ప్రముఖ పాత్రికేయులు వారి సంస్కరణ సభలో వారు వ్రాసిన ఆర్టికల్ ని గుర్తు చేసుకున్న బొబ్బిలి శాసన సభ్యులు ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన). సీనియర్ పాత్రికేయులు, పాత్రికేయ రంగానికి వన్నె తెచ్చిన స్వర్గీయ కిల్లాన మోహన్ బాబు సంస్కరణ సభను బొబ్బిలి స్థానిక పాత్రికేయులు ఏర్పాటుచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు బేబినాయన మరియు రాష్ట్ర మాజీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు, లోకబంద్ విద్యా సంస్థల అధినేత తూముల భాస్కరరావు, రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ రౌతు.రామ్మూర్తి, బొబ్బిలి పట్టణ టీడీపి అధ్యక్షులు గెంబలి. శ్రీనివాస్, పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి.రమేష్ నాయుడు, మాజకౌన్సిలర్లు కాకల.వెంకట్రావు, యూటిఎఫ్ మహిళా నేత కె. విజయ గౌరి, గ్రీన్ బెల్ట్ సోసైటీ అధ్యక్షులు ఎస్ వి రమణ మూర్తి, సిపిఐ, సిపిఎం నాయకులు పి. శంకర రావు,ఎం. శ్రీనివాస్,బీజేపీ నేత పుల్లెల శ్రీనివాస్, రాజా కాలేజ్ లెక్చరర్ డాక్టర్ చోడిగంజి. రవి,ముగడ వెంకట రమణ,కోటగిరి హర్ష పాల్గొన్నారు.

## మనిషిని జ్ఞానమార్గంలో నడిపించేది భగవద్గీత



**మక్కువ, నవంబర్ 3, (మేజర్ న్యూస్) :** మనిషిని జ్ఞాన మార్గంలో నడిపించేది భగవద్గీతే నని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి బొబ్బిలి కమిటీ అధ్యక్షులు సిహెచ్ అప్పలనాయుడు అన్నారు. సోమవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలంలో డి.శిర్లాం, లోవరకండి, దబ్బగడ్డ, కోన, గోపాలపురం, తూరు మామిడి, శాంతేశ్వరం గ్రామాలలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి బొబ్బిలి కమిటీ అధ్యక్షులు సిహెచ్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత గూర్చి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషిని జ్ఞానమార్గంలో నడిపించేది శ్రీకృష్ణ పరమాత్ములు ప్రబోధించిన భగవద్గీతేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్తీక పౌర్ణమికి ప్రత్యేకంగా దీపాలు వెలిగించడం అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సోమవారం అనేది ఆత్మ జ్ఞానం కు గుర్తు, మంగళవారం మోక్షం కు గుర్తు అని మనిషి తెలుసుకోవాలన్నారు. దీపం యొక్క ఆవశ్యకత ఎంతో ఉందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రమిద , మనిషి శరీరం మట్టి తో సమానం అని గుర్తించాలి. రెండు వత్తులు ,జీవాత్మ ఆత్మ ల కలయిక కు గుర్తు, వత్తులు వెలిగించే నిప్పు, గురువు ఇచ్చే జ్ఞానాగ్నికి గుర్తు, నూనె,మనిషి జీవితంకు, జన్మకు కారణమైన కర్మ భావించాలని వారు ప్రబోధించారు.

## బంగారు రాజును కలిసిన జనసేన నాయకులు



**పూసపాటి రేగ, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** మార్కెడ్ రాష్ట్ర చైర్మన్ కరోతు బంగారు రాజు జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన పోలిపల్లిలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పూసపాటిరేగ మండల జనసేన నాయకులు కోట్ల రఘు, పిన్నింటి కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షురాలు బాసిదుర్గతో పాటు జనసేన మండల కన్వీనర్ జలపారి శివ మండలానికి చెందిన గ్రామస్థాయి నాయకులు హాజరై బంగార్రాజుకు పుష్పగుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారీ ఎత్తున పూలదండలు వేసి బంగార్రాజు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని జనసేన నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పలువురు బంగారు రాజు సమక్షంలో కేకులను కూడా కట్ చేసి జనసేన నాయకుల సమక్షంలో స్వీట్లను తినిపించారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక



**గుర్ల, నవంబర్3, మేజర్ న్యూస్ :** మండలం లో చింతల పేట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రామకృష్ణ, హెచ్ఎం గౌరీ దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 హ్యాండ్‌బాల్ ఎంపికలో ఇద్దరు విద్యార్థులు,ఆధునిక పెంటథ్లాన్‌లో ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు వారిని రాష్ట్ర స్థాయి మీట్‌కి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వారు తేదీ 3వ జరగబోయే రాష్ట్ర స్థాయి మీట్ లో నరసరావుపేట పేట గుంటూరులో, జరిగిన క్రీడా పోటీలకు పాల్గొంటారని తెలిపారు. అలాగే ప్రకాశం జిల్లాలో జరగబోయే హ్యాండ్‌బాల్ మీట్‌లోకూడా పాల్గొంటారన్నారు ఎంపికైన వారిలోఎం. రేష్మ, ఆర్. కార్తీక్, శ్రావణి, ప్రశాంతిలు ఉన్నారు. విద్యార్థులను గ్రామపెద్దలు హెచ్ఎం గౌరీదేవి,ఉపాధ్యాయులందరూ అభినందించడం జరిగిందని పాటశాల పిడి రామకృష్ణ తెలియజేసారు.

## బ్రాంజ్ మెడల్ సాధించిన శ్రీ విశ్వా విద్యార్థులు



**చీపురుపల్లి నవంబర్ 3 మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి ఓపెన్ ఛాంపియన్ కరాటే పోటీల్లో పాల్గొన్న నలుగురు శ్రీ విశ్వా విద్యార్థులు బ్రాంజ్ మెడల్ సాధించారు. విశాఖపట్నం గాజువాక లో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన జి.యస్వంత్, ఎమ్.హర్షిత్, ఎస్ చరణ్ తేజ రామ్, ఎం.రాజ్ కుమార్‌లు పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించినట్టు ప్రిన్సిపాల్ రాజేష్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన జి.పెంటయ్యని, విద్యార్థులను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

## సంతపేటలో వైభవంగా జ్యోతిర్లింగార్చన



**లక్కవరపుకోట, అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** మండలంలోని సంతపేట గ్రామంలో గల శివాలయంలో కార్తీక సోమవారం పూజా కార్యక్రమంలో భాగంగా జ్యోతిర్లింగార్చన దీపారాధన భక్తి శ్రద్ధ లతో నిర్వహించడం వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో ఉదయం మహాశివునికీ అభిషేకం బిళ్వార్చన హెూమాది కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్తీక మాస విశేషాలు మహా శివుని లీలలు భక్తులకు వివరించారు జోరు వాన లోనూ భక్తులు దీపార్చాన లో పాల్గొనడం భక్తులకు మహా శివునిపై గల భక్తికి నిదర్శనం.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

## – భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు – పలు గ్రామాల్లో వనభోజనాలు కార్యక్రమం

## – శివ్వాం ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ



**గరుగుబిల్లి, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం రెండవ సోమ వారం సందర్భంగా మండల పరిధి లోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో శివనామస్మరణతో మార్మో గాయి.వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, అభిషేకముల తోపాటు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.పవిత్ర నాగావళి నది ఒడ్డున ఉన్న శివ్వాం గ్రామం లోని శ్రీఉమారామ లింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అంపోలు శ్రీనివాసరావుశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

గిజబ గ్రామంలోని శ్రీకాశీవిశ్వే శ్వరస్వామి ఆలయంలో నాగూరు గ్రామంలోని శ్రీచంద్రశేఖర స్వామి ఆలయం, అదే విధంగా గరుగుబిల్లి, రావుపల్లి, రావివలస, తోటపల్లి, పెద్దూరు, గొట్టివలస, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేశారు.శివ్వాం గ్రామంలోని శ్రీఉమారామ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కమిటీ ఆధ్వ ర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.శ్రీఉమారామ లింగేశ్వర స్వామి ఆలయంకు ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు అన్నప్రసాదంను స్వీకరించే సమయంలో ఎటువంటి అసౌకర్యంకు గురి కాకుండా ఉండేలా ఆలయ నిర్వాహకులు పల్ల పాపి నాయుడు, గుంట్రెడ్డి అప్పల నాయుడు, తదితరులు తగు చర్యలు చేప ట్టారు.

గిజబ గ్రామంలోని శ్రీకాశీవిశ్వే శ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కిషోర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. గిజబ గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.అదే విధంగా గిజబ గ్రామంలోని శివాలయం ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమమును చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి ఎంపి టిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు మాజీ సర్పంచ్ లు మరడాన కృష్ణమూర్తినాయుడు, మరడాన సీతమునాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంక ర్రావు, జి సూర్యనారాయణ,రామ కృష్ణ, మండల పకీరు నాయుడు, మరడాన గౌరీశంకరరావు తదితరు లు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి : సిపిఎం డిమాండ్




**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కరించి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం పాలకొండ నవోదయ నగర్‌లో సిపిఎం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు జిల్లా కమిటీ సభ్యులు డి.రమణారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు పూర్తయిన అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు పాలకొండ రోడ్డు విస్తరణ, పట్టణం లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం .డంపింగ్ యార్డ్ సమస్య మంచినీటి సమస్య ఇంటింటి కొలాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, గారమ్మ కాలనీ, జగనన్న కాలనీ, బుట్టి మఠం కాలనీ గాయత్రి నగర్ చివర ప్రాంతాల్లో నేటికీ మౌలిక సదుపాయాలు కు చర్యలు చేపట్టలేదని. అలాగే రైతు బజారు. మినీ స్టేడియం. తోటపల్లి ఎడమ కాలువ ఆధునీకరణ జంపర్ కోట రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయడంలో నిధులు కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని పాలిటెక్నికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వంశధార వరద ప్రహరీ గోడ నిర్మాణం భామిని మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పుడకి కూడా నామ మాత్రమే ఉన్నదని గిరిజన ఉత్పత్తులకు మినీ పరిశ్రమ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యం వహించారని ,నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలతో పాటు విద్య వైద్యం తదితర అంశాలు పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎన్నికలు ముందు ఇచ్చిన కూటమి ప్రభుత్వ హామీలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు పాలకొండ బహిరంగ సభలో ఇచ్చిన హామీలు తక్షణమే అమలుకు చర్యలు చేపట్టాలని నెల రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కార్యచరణ చేపట్టాలని లేకుంటే సిపిఎం పార్టీ ప్రజల్ని వివిధ వర్గాల వారిని కుల మత రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు కార్యక్రమంల ఏ భానుచందర్ కె రాము. డి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్ కుమార్, శిరీష దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**సీతానగరం నవంబర్ 3 మేజర్ న్యూస్ :** మండలంబక్కుపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ప్రెసిడెంట్ గొట్టాపు అప్పారావు మేనల్లుడు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. ఆ దంపతులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయించాలి

**– మన్యం జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి అక్కేన మధు**

**– విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ**

**– రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి మధు వెల్లడి**



**గరుగుబిల్లి, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు పండించిన ధాన్యమును విక్రయించి మద్ద తు ధరను పొందాలని పార్వతీపురం మన్యం జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి అక్కేన మధుసూదనరావు అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతులు ధాన్యమును విక్రయించిన 24 గంట ల్లో నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందని మధుసూదన రావు స్పష్టం చేశారు.అదే విధంగా ధాన్యం విక్రయించేందుకు అవసర మైన గోనెలు మరియు లేబర్ చార్జీలతో పాటు రవాణాచార్జీలకు సంబంధించిన డబ్బులు రైతులకు సంబంధించిన అకౌంట్‌లో జమ అవుతాయని పేర్కొన్నారు.ఈ మేరకు రైతులు మధ్యవర్తులకు ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల కు దాన్యమును విక్రయించాలని రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి మధుసూద నరావు కోరారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులు పండించే ధాన్యంకు ప్రభుత్వం ప్రస్తుతం మద్ద తు ధర్నా ప్రకటించడం జరిగిందని తెలిపారు. గ్రేడు ఏ రకం కింట్వా ధాన్యము ధర 2,389 రూపాయలు మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయిం చడం జరిగిందన్నారు.అదే విధంగా కామన్ రకం ధాన్యముకు సంబంధిం చి వెంట 2369 రూపాయలు ధరగా నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు విధిగా మధ్యవర్తులకు ధాన్యమును విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు విక్రయించాలని మధుసూదనరావు పేర్కొన్నారు.

# లీజులు పేరుతో పేదల భూములు కాజేస్తున్నారు

## భూస్వాముల, పెత్తందార్ల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి : రాష్ట్ర కార్యదర్శి దంతులూరు వర్మ డిమాండ్

**మక్కువ, నవంబర్ 2, (మేజర్ న్యూస్ మేజర్ న్యూస్) :** మక్కువ మండలంలో గత కొన్నేళ్లుగా అపస్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలి. భూస్వాముల, పెత్తందారుల అధీనంలో ఉన్న బంజరు, పోరంబోకు, అసైన్డ్ భూములన్నింటినీ పేదలకు పంచాలని కోరుతూ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు మక్కువ సోమవారం నాడు ధర్నా నిర్వహించారు. ముందుగా మక్కువలో సామిల్లు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు అధికారుల తీరుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ... మక్కువ మండలంలో అనేక భూమి సమస్యలు పరిష్కారానికి నోచుకోక అపస్కృతంగా ఉన్నాయి. ఎస్ పెద్దవలస , పనసభద్ర , మార్కొండ పుట్టి , శంబర , దెబ్బగడ్డ పంచాయతీలలో భూస్వాములు , పెత్తందారులు చాలా భూములను బినామీల పేర్లతో, వంద సంవత్సరాలు లీజుల పేర్లతో, తప్పుడు రిజిస్ట్రేషన్ లతో ఆక్రమించుకొని ఉన్నారని ఆయన ఆరోపించారు. ఎస్. పెద్దవలస రెవెన్యూలో గంటిమెట్ట లో సర్వేనెంబర్ 228 లో 200 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్న కాముడు వలస, ఇటుక వలస, కొత్త కాముడు వలస, మామిడి కొత్త వలస గ్రామాలకు చెందిన 80 మంది గిరిజనులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్.ద్దవలస జగన్నాథ స్వామి దేవస్థానానికీ చెందిన 36 ఎకరాల భూమిలో 1994 నుంచి సాగులో ఉంటున్న 40 మంది హరిజనులు, గిరిజనులకు ప్రభుత్వము కొనుగోలు చేసి అప్పగించాలన్నారు. నగుళ్ళు , కె పెద్దవలస , మార్కొండపుట్టి రెవెన్యూలలో భూస్వాముల బినామీ పేర్ల ఆక్రమించుకున్న బంజరు భూములను గుర్తించి అర్హులకు పంచిపెట్టాలని కోరారు. గుంటుభద్ర రెవెన్యూలో అన్ సర్వే లాండ్స్ అన్నింటిని సర్వే చేసి, సాగులో ఉన్న రైతులకు, ఇతర రైతులకు పట్టాలు ఇవ్వాలని , ఈ విధంగా మండలంలో అనేక భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఉన్నాయని, పరిష్కరించి అర్హులైన వారికి పంచి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ వివిధ పంచాయతీలలో పరిష్కరించబడకుండా ఉన్న దాదాపు 30 భూమి సమస్యలపై దరఖాస్తులను అందజేశారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా




గర్వించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు, సహాయ కార్యదర్శి మోనంగి భాస్కరరావు నాయకులు ప్రసాదు, అసిరి, చెంచు, అలాగే వివిధ గ్రామాల నుంచి గిరిజన పెద్దలతో పాటు సుమారు 400 మంది గిరిజనులు, హరిజనులు బాధ్యత ప్రజలు పాల్గొన్నారు.

# కర్తవ్య ప్రభోధిని...కార్తీక పున్నమి

– కార్తీక పౌర్ణమి శివుడు,విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజు – జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మ వెల్లడి

– కార్తీకమాసంలో వచ్చే పున్నమి పరమ పవిత్రం – ఈనెల 5న కార్తీక పౌర్ణమి : వివిఎస్ఎల్ఎన్ శర్మ



**గరుగుబిల్లి, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో వచ్చే పున్నమి పరమ పవిత్రం...అచంచల స్థిర భక్తి విలువలను ప్రబోధిస్తుంది... ఈపర్వదినాన్ని త్రిపుర పూర్ణిమ దేవ దీపావళి అని కూడా అంటారు. పురాణ కథనాలను అనుసరించి త్రిపురాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి.ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న త్రిపురాసురుడు అంతమయ్యాడన్న ఆనందముతో దీపాలు వెలిగించి ముల్లోకాలు సంబ రం చేసుకున్నాయి.వెయ్యి సంవత్స రాల రాక్షస పాలన అంతరించిన శుభ సందర్భంగా మహా శివుడు ఆనాడు తాండవం చేశాడు.కార్తీక పౌర్ణమి అటు శివుడుకు,ఇటు శ్రీ మహావిష్ణువులకు అత్యంత ప్రీతి కరమైన రోజు...కార్తీక పౌర్ణమి రోజున దీపం వెలిగిస్తే తెలుసో తెలియకో చేసిన పాపాలన్నీ హరిస్తాయని అంటారు.మాసాలన్నింటిలోనూ పరమ పావనమైన కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.ఈరోజున సము ద్రంలో లేదా నదిలో స్నానాలు చేయ డం శుభప్రదమని,వేమకోటి వాస్తు జ్యోతిషాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద,సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ తెలిపారు. శివుడు,విష్ణువులిద్దరికి ఎంతో ప్రీతి కరమైనది కార్తీక పౌర్ణమి అని వెల్లడించారు.ఈనెల 5వ తేదీన బుధవారం కార్తీక పౌర్ణమి అని ఈరోజు చంద్రుడు సోడశ కలలతో ఉంటాడని అమృత కిరణాలు పడ తాయని అందుకే ఆరోజు అందరూ కార్తీక దీపాలు వెలిగిస్తారన్నారు. కార్తీక పున్నమి రోజున జ్వాలాతో రణం ప్రతి విష్ణు మరియు శివాల యాలలో సాయంకాలం ఎండు గడ్డితో పేమిన తాడును ఉంచి నిప్పు పెట్టిన అనంతరం కింద నుంచి భక్తులు వెళతారన్నారు.దీని అర్థం పరమార్థం ఏమిటంటే మానవుడు తనలో ఉన్న దుర్గుణాలను కామ, క్రోధ, మద, మాత్సర్యములను దహించివేసి సత్వ గుణమును ప్రసాదించమని ఆపరమేశ్వరుని కోరుకుంటారని తెలిపారు.దీనివల్ల స్వామి కటాక్షము మరియు మోక్ష ము కలుగుతుందన్నారు.సముద్ర స్నానం, శివారాధన, అభిషేకములు, దీపారాధ నలకు విశేషమైన ఫలితా లు ఉన్నాయని తెలిపారు.పౌర్ణమి నాడు రోజంతా ఉపవాసం ఉండి సాయం కాలం 365 వత్తుల దీపాన్ని వెలిగించడం సంప్రదాయం అని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బ లక్ష్మీనరసింహశర్మ వెల్లడించారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి...ఈఒత్తులు కొందరు దీపాలను అరటి దొన్నలపై ఉంచి సమీపంలోని నదిలో లేదా కొలనులో వదులుతారని మరి కొంతమంది ఆలయంలో దీపాలను వెలిగిస్తారని తెలిపారు. సంప్రదాయా లను అనుసరించి కార్తీకపున్నమి నాడు పూజా దికాలు నిర్వహించడం సంగతి అలా ఉంచితే...ఈఆచారాల వెనక ఆంత ర్యాన్ని గమనించాలని జ్యోతిష ప్రవీణ వి ఎస్ ఎల్ ఎన్ శర్మ భక్తులను కోరారు. కార్తీక మాసం విశేషమైన మాసము అని రోజూ శివాలయం దర్శనం చేసుకుని చెంబుడు గంగాజలమును శివలింగంపై వేసి ఓం నమశ్శివాయ అంటే చాలు అని స్వామి అనుగ్ర హము కలిగి అత్యంమందు ముక్తి మరియు మోక్షము కలుగుతుందని శివపురాణంలో చెప్పడం జరిగిందని జ్యోతిష్య ప్రవీణ వి ఎస్ ఎల్ ఎన్ శర్మ భక్తులకు ఉద్బోధించారు.

## అధికారులు పాఠశాలల్లో, వసతి గృహాల్లో రాత్రి బస చేయాలి

### సమస్యలుంటే నేరుగా వాట్సాప్ చేయండి

### బహిరంగ మలవిసర్జన ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, నవంబర్ 3 :మేజర్ న్యూస్ :** జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల డెప్యూటీ అధికారులు సిబ్బంది సకాలంలో వస్తున్నదీ, లేనిదీ పరిశీలించాలని, అలాగే తరచూ పర్యటనలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వర్క్‌షాప్ నిర్వహించారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

– గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు

– గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





**గరుగుబిల్లి, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు.ఈసందర్భంగా చదవడం మాకిష్టం కార్యక్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.అనంత రం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు.పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.గ్రంథాల యములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు.ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి, పీఎం జన్ మాన్, పీఎం జుగా పథకాల ద్వారా గిరిజనులకు అధిక మేలు : ఏఓ సునీల్



**సీతంపేట నవంబర్ 3 మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం జన్మన్, ఆది కర్మయోగి, పీఎం జుగా పథకాలపై ఐటీడీఏ పరిధిలోని పంచాయతీ సెక్రటరీలకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఐటీడీఏ మీటింగ్ హాల్లో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఐటిడిఏ ఏవో వి.సునీల్ మాట్లాడుతూ పీఎం జన్మన్, పీఎం జుగ, కర్మయోగి పథకాలు ద్వారా గిరిజనులకు అధిక మేలు జరుగుతుందని, కావున ఈ పథకాల్లో ఉన్న అంశాలపై పంచాయతీ సెక్రటరీలు పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. గిరిజన గ్రామాల్లో అవసరమయ్యే మౌలిక వసతులపై శాఖల వారీగా యాక్షన్ ప్లాన్లు తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లోని గిరిజన ప్రజలతో సమావేశమై వారి గ్రామానికి అవసరమయ్యే వసతులను గుర్తించాలన్నారు. ఆరోగ్యానికి సంబంధించి జిల్లా మాస్టర్ ట్రైనీ డాక్టర్ రవీంద్ర వైద్య విభాగానికి సంబంధించిన అంశాలపై పంచాయతీ సెక్రెట రీలకు అవగాహన కల్పించారు. అదే విధంగా డిప్యూటీ డిఈఓ రామ్మోహన రావు గ్రామాల్లో ఉన్న గిరిజన పాఠశాలల్లో పంచాయతీ సెక్రటరీలు చేయవలసిన పనులపై అవగాహన కల్పించారు. ఐటిడిఏ డిపిఓ పీఎం జన్మన్, పిఎం జుగా, కర్మయోగి పథకాలలోని సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. అన్ని విభాగాలకు సంబంధించిన అంశాలపై పంచాయతీ సెక్రెటరీలకు శిక్షణ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ డిఈ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకొండ పాత రెవెన్యూ డివిజన్‌ను జిల్లా చేయాలి లేదా శ్రీకాకుళం జిల్లాలో పాలకొండను కలపాలి

### – పాలకొండసాధన సమితి డిమాండ్




**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పాత రెవిన్యూ డివిజన్ ను జిల్లా చేయాలని లేదా శ్రీకాకుళం జిల్లాలో పాలకొండను కలపాలని కోరుతూ రాజకీయాలకు అతీతంగా పట్టణ పౌరులు,వర్తక,వాణిజ్య, వ్యాపార ఉద్యోగ,ఉపాధ్యాయ,మేధావులు ప్రధాన కోర్టుగా జరుగుతున్న ర్యాలీ తదనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ పాలకొండ ఇన్చార్జి పడాల భూదేవి మాట్లాడుతూ ఈ ఉద్యమం ప్రజల గుండె చప్పుడు అని కూటమి ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని కోరుతూ జరుగుతున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఆనాడు అస్తవ్యస్తంగా జరిగిన జిల్లాల విభజన నేపథ్యంలో పాలకొండ పాత రెవిన్యూ డివిజన్ మొక్కలు చేసి విభజించి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గిరిజన ప్రాంత ప్రజల హక్కులు కాపాడుతున్న అటుహక్కులను గిరిజన ప్రజల ప్రధాన జీవన ఆధార సౌలభ్యానికి కీలకమైన ఐటిడిఏ మనుగడ ప్రశ్నార్థంగా ఉన్న నేపథ్యంలో గిరిజన ప్రజల మనోభీష్టానికి తీవ్ర నష్టం కలిగించే అంశాలు జిల్లాల విభజనలో ఉన్న నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం జిల్లాల విభజనను శాస్త్రీయ పద్ధతిలో ఏర్పాటు చేయుటకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పాలకొండ రెవెన్యూ డివిజన్ ను జిల్లా చేయాలని లేదా శ్రీకాకుళం జిల్లాలో కలపాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఇప్పటికే విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టి తీసుకు వచ్చానని త్వరలోనే ఇన్చార్జి మంత్రి అచ్చం నాయుడు గారి దృష్టికి కూడా తీసుకెళ్తానని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో దీనిపై ఆలోచించేటట్టుగా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు సవర సింహాచలం, సుగన్న, పట్టణ పెద్దలు ప్రముఖులు నందాన సుధాకర్,వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధరావు (కౌన్సిలర్), సాధన సమితి పెద్దలు నగర్ పంచాయతీ కౌన్సిలర్స్ తుమ్మగుంట శంకర్రావు,కడగల వెంకటరమణ, బాసూరు కాంతారావు,,బాబి కిలారి మోహన్, రుంకు రామకృష్ణ,, వెన్నపు వెంకటరమణ మాజీ సైనికు ఉద్యోగుల సంఘం,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వల్లూరు సత్యనారాయణ, ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు బుజ్జి,ఆర్ఎంపీ డాక్టర్స్ యూనియన్ నాయకులు పాలవలస రామినాయుడు, రెల్లి కులస్తుల సంఘం నాయకులు కొట్నాన అప్పన్న, విద్యా సంస్థల సంఘం నాయకులు దూబ వెంకటరమణ, రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం.. పెద్ద సంఖ్యలో అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు



**గరుగుబిల్లి, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాల యాల్లో అన్నప్రసాద వితరణ కార్య క్రమంను ఆలయ కమిటీల ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈమేరకు ఆయా గ్రామాల్లోని శివాల యాల్లో భక్తులు దాతల సహకా రంతో అన్నప్రసాద వితరణ కార్య క్రమము జరిగింది. మండల పరిధి లోని గిజబ గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో నిర్వ హించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీక రించారు. అదే విధంగా పవిత్ర నాగావళి నది ఒడ్డున ఉన్న శివ్వాం గ్రామంలోని శ్రీఉమా రామలింగేశ్వ రస్వామి ఆలయంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు. ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద ము అందజేశారు.గిజబ గ్రామంలో గ్రామ పంచా యతీ సర్పంచ్ మండల భాగ్య లక్ష్మి,ఎంపిటిసి సభ్యులు మరదాన సింహాచలంనాయుడు,మాజీ సర్పం చులు మరదాన కృష్ణంనాయు డు, మరదాన సీతము నాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మండల శంకర్రావు, జి.సూర్యనారాయణ, మండల పకీరునాయుడు,రామ కృష్ణ, మరదాన గౌరీశంకర్రావు తదితరుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహించారు.భక్తులు ఎటువంటి అసౌకర్యముకు గురికాకుండా ఉండేలా కమిటీ సభ్యులు తగు చర్యలు చేపట్టారు.

# మహిళలకు రక్షణ కల్పించాలి అంటూ ఎస్ఎఫ్ఐ

**- డివైఎఫ్ఐ భారీ ర్యాలీ**

**- ఆర్డీవో వివి రమణకు వినతి పత్రం అందజేసిన విద్యార్థులు**



**నర్సీపట్నం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళలకు రక్షణ కల్పించాలని ర్యాలీ నిర్వహించారు ఆర్డిఓ ఆఫీస్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు ఆర్డీవో గారికి వినత పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో వివి రమణ మాట్లాడుతూ తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు భరోసా కల్పించారు. ఎమ్మార్వో రామారావు ఎంఈఓ తదుపులు విద్యార్థులకు న్యాయం చేస్తామని తెలిపారు. నర్సీపట్నం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎం సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి సుమారు 78 ఏళ్లు గడుస్తున్న మహిళ పైన బాలికల పైన రోజురోజుకీ దాడులు పెరుగుతున్నాయని అన్నారు కాంప్లెక్స్ కాలేజీ శివపురం ప్రాంతాల్లో కాలేజీకి వెళ్లి వస్తున్న విద్యార్థులపై అల్లరిమోకలు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని అన్నారు విద్యార్థులపై బాలికలపై మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని అన్నారు కాంప్లెక్స్ లో హాస్టల్లో ప్రాంతాల్లో శివపురం హాస్టల్ ప్రాంతాల్లో విద్యార్థులపై వివిధ రకాల లో భాషల్లో మాట్లాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు గీతాకృష్ణ ఎస్ఎఫ్ఐ నాయకులు ధనార్జన్ భార్గవ్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చీమలపల్లిలో గోకులం షడ్డుకు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు



**అచ్చుతాపురం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం చీమలపల్లి గ్రామంలో గోకులం షెడ్లు రెండు సెలక్షన్ అవ్వడం జరిగింది . అందులో భాగంగా ఈరోజు ఒక షెడ్డు కు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సియాద్రి రవి (మండల జనసేన వైస్ ప్రెసిడెంట్), గుర్రాల శివ (గ్రామ ఉపసర్పంచ్) లంక అప్పలరాజు 1వ వార్డ్ నెంబర్, మామిడి వరహాలబాబు 2వ వార్డ్ మెంబర్, సియ్యాద్రి దివాకర్, నగిరెడ్డి శ్రీను, పారిపిల్లి నాగేష్, లంక లక్షణ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న డిమాండ్**



**దేవరాపల్లి, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి పంచాయితీలో ఇంటి పన్నులు వసూళ్లులో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్రమైన దర్యాప్తు జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఎంపిడివో కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మునగపాక నుంచి దేవరాపల్లికి బదిలీపై వచ్చిన బిల్ కలెక్టర్ దేవరాపల్లి గ్రామ ప్రజల కష్టాన్ని ఇంటి పన్నులు రూపంలో వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించ కుండా స్వాహాచేసారని మంఢిపడ్డారు. ఇందులో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లుగా స్పష్టంగా అర్ధ మౌతుందని తెలిపారు. ఈ విషయమై పత్రికల్లో బాహాటంగా వార్తలు వచ్చిన ఈ బాగోతం పై ఎటువంటి విచారణ జరపలేదని తెలిపారు. బిల్ కలెక్టర్ రికార్డులు,బీరువా తాళాలను సైతం నేటి వరకు అప్పగించ లేదని అన్నారు.వాటిని స్వాధీనం చేసుకు నేందుకు స్థానిక పంచాయతీ ఈవో చేసిన ప్రయత్నాలు ఫలించ లేదన్నారు. గత ఎడాది ఇంటి పన్ను సొమ్ము రూ.6 లక్షలే జమ చేసారని దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూళ్ళు కావాల్సి ఉండగా గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మే 25 వ తేదీ వరకు రూ.6 లక్షలు మేర మాత్రమే బ్యాంక్ లో జమ అయ్యాయి. మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్ప పూర్తి స్థాయిలో స్పష్టత రాదన్నారు. దీన్ని అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేపడితే అవినీతి అక్రమాలు బైట పడతాయని తెలిపారు.వీటితో పాటు 2024- 2025 ఆర్థిక సంఘం నిదుల్లో కూడా అవినీతి బట్ట బైలు అవుతుందని అన్నారు.దీంతో ఇంటి పన్నులు వసూళ్లు లో జరిగిన అవినీతి అక్రమాళ్ళు పై అన్ని కోణాల్లో సమగ్ర మైన దర్యాప్తు జరిపి నిగ్గు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని పిర్యాదులో వెంకన్న డిమాండ్ చేశారు.

# పేద, విద్యార్థుల భవిష్యత్తుకై పోరుబాట

**- మాజీ డిప్యూటీ సీఎం బూడి**

**- దేవరాపల్లిలో వైసీపీ కోటి సంతకాలు సేకరణ**



**దేవరాపల్లి, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** పేద విద్యార్థుల భవిష్యత్తుకై ఉమ్మడిగా పోరాటం చేస్తామని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరదపు రెడ్డి లలితా నాయుడు ఆధ్వర్యంలో అతని నివాసం వద్ద కోటి సంతకాల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముత్యాలయుడు హాజరై మాట్లాడారు. పేద విద్యార్థులకు వైద్య, విద్యకు దూరం చేసే విధంగా కూటమి ప్రభుత్వం నియంతృత్వ పోకడి అవలంబిస్తుందని ఆయన మండిపడ్డారు. కుట్రలో భాగంగానే 17 వైద్య కళాశాలలో ప్రైవేట్ వ్యక్తులకు దారదత్వం చేసేందుకు సిద్ధమైందని ఇటువంటి నీచపు ఆలోచనలు రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి లేకుంటే ప్రజా ఉద్యమాన్ని చవిచూడవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. తమ ప్రాణాలు పణంగా పెట్టైనా వైద్య కళాశాలను ప్రైవేటు పరం కాకుండా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కోటి సంతకాల కార్యక్రమం అనంతరం కూటమి ప్రభుత్వం అన్యాయాలను, అక్రమాలను రాష్ట్ర గవర్నర్ కు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చింతల బుల్లి లక్ష్మీ, జడ్పిటిసి కర్రీ సత్యం, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, వైయస్సార్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు గొర్రెపోటు రమాదేవి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు గంగ వంశపు సంతోష్, పార్టీ నాయకులు కొరుప్రోలు శ్రీను, చొక్కాకుల రమణ, వరదపు రెడ్డి చంద్రరావు, కిలాడి ఉమా మహేశ్వరరావు, గొర్లి తాతారావు, పాచిలి వెంకట్రావు, రొంగలి నారాయణమూర్తి, నమ్మి నాగరాజు, వరదపురెడ్డి అప్పలనాయుడు, వెలుసూరి అప్పలశెట్టి, సబ్బవరపు కొండబాబు, ఉల్లి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొండకర్ల శివాలయంలో ఘనంగా 2వ కార్తీక సోమవారం శోభ



**అచ్చుతాపురం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో కొండకర్ల గ్రామంలో వెలిసియున్న శ్రీ జగదీశ్వర స్వామి ఆలయంలో రెండో కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు వేకువ నుండే బారులు తీరారు అలాగే కొండకర్ల గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు ఆలయంలో ఉదయం నుండి శివనామాలతో ఓరెత్తించారు కార్తీకమాసం సందర్భంగా మహిళలు వేకువజాము నుండే స్వామివారి దర్శనాలకు బారులు తీరారు ఆలయ పండితులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు

# ఆటల పోటీల్లో సత్తా చాటీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన భాగ్యశ్రీ

**రావికమతం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ హై స్కూల్ కి చెందిన విద్యార్థిని ఎం భాగ్యశ్రీ జిల్లాస్థాయి ఆటల పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మండల స్థాయి, డివిజన్ స్థాయి పోటీలలో అగ్రస్థానంలో నిలవడంతో భాగ్యశ్రీని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు విశాఖపట్నం అర్మడ్ రిజర్వ్ పోలీస్ గ్రౌండ్లో నిర్వహించారు.ఇ పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్ లో భాగ్యశ్రీ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు వి రామారావు చెప్పారు.



# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు భవాని విద్యానికేతన్ విద్యార్థినిలు ఎంపిక

**అచ్చుతాపురం, నవంబర్ 3 ,మేజర్‌న్యూస్:** మండలంలో శ్రీ భవాని విద్యానికేతన్ పాఠశాల విద్యార్థినిలు అన్యమిరెడ్డి అర్చన లాలం చైత్ర కొట్టుమూరు లాస్య శ్రీ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని కరెస్పాండెంట్ కోరారు



# కేంద్ర మంత్రిని పుష్పగుచ్ఛంతో స్వాగతించిన పొన్నగంటి

**- పొన్నగంటి అప్పారావు ఆధ్వర్యంలో బీజేపీలో పలువురు చేరిక**

**- కండువా కప్పి ఆహ్వానించిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

**అనకాపల్లి, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో ఘన స్వాగతం లభించింది. బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యులు, సీనియర్ లీడర్ పొన్నగంటి అప్పారావు పుష్పగుచ్ఛం, దుశ్శాలువాతో సాదర స్వాగతం పలికారు. అనంతరం తేనీటి విందు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు కేంద్ర మంత్రి ఆధ్వర్యాన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్, జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మైనింగ్ సెస్సు పేరుతో అడ్డగోలుగా దోపిడీ

**: కంపెనీ పై ట్రాక్టర్ యజమానులు ఆర్డీవో కు ఫిర్యాదు**



**నర్సీపట్నం, నవంబరు 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ట్రాక్టర్ యజమానులు కూలీలు పి జి ఆర్ ఎస్ లో నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి వివి రమణకు ఫిర్యాదు చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ ట్రాక్టర్ యజమానులు మైనింగ్ చెస్ పేరుతో అన్యాయంగా దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఇప్పటివరకు ఎప్పుడు ఇలాంటి సందర్భాలు లేవని క్రొత్తగా ఒక కంపెనీ దొంగ బిల్లులు ఇస్తూ మోసం చేస్తున్న ఏఎంఆర్ కంపెనీ పై గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఎంతో కాలంగా ఈ ట్రాక్టర్లు నడుపుతున్నామని ఇప్పుడు కొత్తగా మైన్స్ అధికారులు అని చెప్పి దౌర్జన్యంగా మా దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ ట్రాక్టర్ మీద దాదాపు 500 మంది జీవనోపాధి పొందుతున్నామని ఇలా ఎటువంటి అనుమతులు లేకుండా మాపై దౌర్జన్యం చేసి మా దగ్గర డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని వారిపైన కంపెనీ పైన మరియు వారి ప్రతినిధుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయవలసిందిగా ఆర్డీవో రమణ నీ కోరమన్నారు. మాకు ఇచ్చే బిల్లులు పైన ఎక్కడ కంపెనీ పేరు గాని, ఒరిజినల్ హెూలీ గ్రాము గాని, క్యూఆర్ కోడ్ గాని, మా దగ్గర వసూలు చేస్తున్న డబ్బులుకు బిల్లు ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారని , ఐడి కార్డులు కూడా వారి దగ్గర ఉండటం లేదని అసలు ఎవరు నకిలీ ఎవరు కూడా తెలియని పరిస్థితిలో మేము ఉన్నామని మాకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్డీవో వివి రమణ మాట్లాడుతూ ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో ఎమ్మార్వో రామారావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా అడ్డగోలుగా దోపిడీ చేస్తున్న ఏఎంఆర్ కంపెనీ పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రీనివాస కళ్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు

**- నర్సీపట్నంలో వైభవంగా స్వామివారి కళ్యాణ మహెూత్సవం**

**- కన్నులారా తిలకించి తరించిన వేలాది మంది భక్తులు**



**నర్సీపట్నం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహెూత్సవం శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు వారి సతీమణి శ్రీమతి చింతకాయల పద్మావతి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని, స్పీకర్ అయ్యన్నపాత్రుడు వారి కుటుంబ సభ్యులు చింతకాయల విజయ్ , ఆయన సతీమణి డాక్టర్ సువర్ణ , మరియు చింతకాయల రాజేష్ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీనివాస స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ దివ్య కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించేందుకు నర్సీపట్నం పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ, మంగళ వాయిద్యాల సవ్వడితో స్వామివారి కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. భక్తుల గోవింద నామ స్మరణలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. వేలాది మంది భక్తులు స్వామివారి దివ్య కళ్యాణాన్ని కన్నులారా చూసి, భక్తి పారవశ్యంతో పులకించిపోయి, తరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న తి తి ది వారు నర్సీపట్నం లో ఇంత అద్భుతంగా స్వామి వారి కళ్యాణం జరిపినందుకు నర్సీపట్నం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కళ్యాణానికి డీసీసీబీ చైర్మన్ కోన తాతరావు, హెూసింగ్ చైర్మన్ తాతయ్య బాబు, దాడిరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పి భోనంగి లో పశు వైద్య శిబిరం



**పరవాడ, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** పాడిపశువులు తుఫాను ధాటికి వివిధ రకాల వ్యాధులతో బాధపడడం గుర్తించిన పరవాడ పశుసంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి తమ సిబ్బందితో సోమవారం పాయకరావు బోనంగిలో తుఫాను ప్రభావిత ఉచిత పశువైద్య శిబిరాన్ని,వాడ చీపురుపల్లి పశువైద్యులు డా. సురేష్ కుమార్ మరియు సిబ్బందితో అత్యవసరంగా ఏర్పాటుచేసారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో తుఫాను కారణంగా అనారోగ్యానికి పాలై జ్వరం,గాయాలు బారినపడిన పాడి పశువులకు తగిన చికిత్స అందజేసారు.పెయ్యలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పశువులకు బలాన్నిచ్చే లివర్ టానిక్కులు,మినరల్ మిక్చర్ పొట్లాలు,నట్టల నివారణ మందులు పాడిరైతులకు డా.రామకృష్ణ కీర్తి అందజేసారు.ఈ శిబిరంలో హాజరైన పాడిరైతులకు తమ పాడిని పెంపొందించడమై డా. రామకృష్ణ కీర్తి తగిన సూచనలు, జాగ్రత్తలు వివరించారు.ఈ అత్యవసర వైద్య శిబిరం ఏర్పాటు చేయడంపై పాయకరావు బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్,మాజీ ఎంపీటీసీ డెక్క శ్రీనివాసరావు మరియు గ్రామరైతులు హర్షాన్ని తెలియజేస్తూ డా.రామకృష్ణ కీర్తి,డా.సురేష్ కుమార్ సిబ్బందిని అభినందించారు. ఈ ఉచిత పశువైద్య శిబిరంలో కలపాక, తానం, భరణికం, పెదముషిడివాడ రైతు సేవా కేంద్రాలలో పని చేస్తున్న పశువైద్య సహాయకులు భాస్కర్, లక్ష్మణ్, శ్రీనివాస్ గోపాల మిత్ర చిరంజీవి మరియు పరవాడ మండల పశువైద్య సిబ్బంది పాల్గొని పశువులకు తగిన మెరుగైన, అందజేసారు.

# చేవెళ్ళ బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం

**: ఎంపీ సీఎం రమేష్**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 3, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం చేవెళ్ళ దగ్గర చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీ కొట్టడంతో 17 మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను అని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సిఎం రమేష్ తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనుటకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి

**- సురక్షిత మంచినీటి పథకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**
**- ప్లాస్టిక్ నిషేదంపై నెలరోజులు పత్యేక క్యాంపయిన్**
**- ప్రతి ఒక్కరు చేతి సంచిని ఉపయోగించాలి**
**- ఉపాధిహామీకూలీలకు కనీస వేతనం అందించాలి**
**- జిల్లా, డివిజను, మండల స్థాయిలో ఉద్యోగులకు కార్తీకవనబోజనాలు నిర్వహణ**
**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, నబంబరు 3, మేజర్‌న్యూస్:** ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనుటకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మండల అభివృద్ధి అదికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అదికారులతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో డుమా, డిఆర్డిఎ, పంచాయతీరాజ్, గ్రామ పంచాయతీ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షనిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ 15 ఫైనాన్స్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, త్రాగునీటి పథకాలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, ప్రస్తుతం గల అన్ని పథకాలు వినియోగంలోనికి తీసుకురావాలని తెలిపారు. జలజీవన్ మిషన్ పనులు పూర్తిచేసి ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులమధ్య సఖ్యత పెంచేందుకు, సంబంధాలు మెరుగుపరచుటకు, మానసిక ఆరోగ్యం పెంపొందించేందుకు జిల్లా, డివిజను, మండల స్థాయిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి కార్యక్రమం 11వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఈ లోగా డివిజను, మండల స్థాయిలో వనబోజనాలు కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మునిసిపాలిటీ, గ్రామాలలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలువలలో పూడిక లేకుండా చూడాలని, కాలువలలో చెత్తను వేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి షాపులో చెత్తబుట్టను ఉంచాలని, చెత్తను పంచాయతీ వారికి అందించాలని తెలిపారు. ప్లాస్టిక్ గ్లాసులు,సీసాలు విచ్చలివిడిగా రోడ్డుపై పారవేసే మద్యం, తదితర దుకాణాలపై చర్యలుతీసుకోవాలని, మాటవినకపోతే దుకాణాలు మూసివేయించాలన్నారు. గ్రామాలలో సేకరించిన పొడిచెత్తను పునర్వినియోగానికి గాను మారివలసలోగల జిందాల్ కంపెనీకి తరలించాలని, చెత్తను తరలించని పంచాయతీలకు జరిమానా విధించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. క్లాప్ మిత్రలకు ప్రతి నెల సక్రమంగా వేతనాల చెల్లించాలని తెలిపారు.
చెత్తనుండి సంపదతయారీ కేంద్రాల కార్యకలాపాలపై సమగ్రనివేదిక అందించాలని జిల్లా కలెక్టరు సూచించారు. వర్మికంపోస్టు తయారీ, అమ్మకం వివరాలు అందించాలన్నారు. గ్రామాలలో చెత్తసేకరణను అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలన్నారు. పారిశుధ్యంలో ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయంలో వ్యతిరేక అభిప్రాయం వ్యక్తపరచిన సిబ్బందికి షోకాజు నోటీసులు జారీచేయాలన్నారు. రెండువారాలలో మరల అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. .ఈ సమావేశంలో డిప్యూటీ సిఇ కె. రాజ్ కుమార్, డుమా పిడి పూర్ణమాదేవి, గ్రామవార్డు సచివాలయాల అదికారులు మంజులవాణి, ఇ. నాగలక్ష్మి, డిపిఒ సందీప్, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# రేపు చోడవరం లో మెగా జాబ్ మేళా

- జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 03, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నవంబర్ 5 న బుధవారం ఉదయం 9 గంటలకు చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సుమారు 17 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఈ మెగా జాబ్ మేళాకు సుమారుగా 17 బహుళ జాతీయ కంపెనీలు 1500 ఖాళీలతో హాజరావుతున్నారని ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, డిగ్రీ మరియు పి జి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా ఎక్కువ రెస్యూమేలు, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు జెరాక్స్ లతో ఉదయం 9 గంటలకు జాబు మేళా జరుగు ప్రదేశానికి హాజరు కాగలరు. మరిన్ని వివరములకు 9494791935/ 7981102224 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ ఎన్. గోవిందరావు ఇంచార్జి డి ఆర్వో ఎస్ సుబ్బాలక్ష్మి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు పంచాయతీ వద్ద మహిళ ఆత్మహత్య యత్నం

- తనకు న్యాయం చేయాలంటూ మౌన పోరాటం
- జిల్లా మంత్రులు, అధికారులు రావాలంటూ ప్లకార్డుల ప్రదర్శన
- పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని వార్నింగ్
- బలవంతంగా తరలించిన పట్టణ పోలీసులు



**అనకాపల్లి, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** తనకు జరిగిన అన్యాయం పై జిల్లా మంత్రులు, అధికారులు వచ్చి న్యాయం చేయాలంటూ కొత్తూరు పంచాయతీ వద్ద సోమవారం సహిదా మహ్మద్ అను మైనారిటీ మహిళ మౌన పోరాట దీక్ష చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టరు ఉద్దేశ్యపూర్వకంగా నన్ను విధుల నుంచి తొలగించారని, ఈ మేరకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులకు ఫిర్యాదులు ఇచ్చినా ఫలితంలేదని, ఇటీవల కొత్తూరు పంచాయతీలో నా మీద దాడి చేశారని ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని, తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని తనకు న్యాయం జరగడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయకుంటే ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టెతో వార్నింగ్ ఇవ్వడంతో పట్టణ పోలీసులు అప్రమత్తమై సమయస్ఫూర్తితో నచ్చజెప్పినా వినకపోవడంతో చేసేదేంలేక ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళా పోలీసుల సహాయంతో బలవంతంగా పట్టణ పోలీస్ స్టేషనుకు తరలించారు. అనంతరం అనకాపల్లి సబ్ డివిజనల్ డీఎస్పీ శ్రావణి ఇరుపార్టీల ఫిర్యాదులపై కొత్తూరు గ్రామంలో విచారణ నిర్వహించారని పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ తెలియజేసారు.

# పంచ దార్ల కొండను పిండి చేస్తున్న అక్రమ మైనింగ్ మాఫియా

- శివ నామాలు చేయవలసిన కొండను కూడా మిగిల్చని మాఫియా
- సంప్రదించిన అధికారులు చర్యలు తీసుకోరు

: సిపిఎం నాయకులు



**అచ్చుతాపురం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం, పంచదారల పంచాయతీలో, పంచదారల కొండను గత రెండు రోజులుగా, గ్రావెల్ తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్న కొంతమంది వ్యక్తులు, మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖకు చెప్పినప్పటికీ, అర్ధ రాత్రి పూట అక్రమంగా గ్రావెల్ తవ్వాలు చేపడుతున్న దుండగులపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి దేవుడు నాయుడు ఆరోపించారు. మీడియా ద్వారా అయినా ఇటువంటి దుండగులపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకునే విధంగా పత్రికల్లో ప్రచురించాలని విజ్ఞప్తి చేశారు.

# డ్రోన్లు ఎగరేస్తే చర్యలు సిఐ హిమగిరి హెచ్చరిక

**అరకులోయ, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** గిరిజన గ్రామాల్లో డ్రోన్లు ఎగురవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడుతూ తమ సర్కిల్ పరిధిలోని అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ మండలాల్లోని ప్రజలకు భయభ్రాంతులకు గురి చేసే విధంగా



డ్రోన్లు ఎగురవేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతగిరి,అరకులోయ మండలాల్లోని ఆదివాసీ ప్రాంతాల్లో హైడ్రోపవర్ ప్రాజెక్టుకు సంబంధించి డ్రోన్ల సర్వే నిలిపివేసినట్టు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి.సంధ్యారాణి ఇటీవల ప్రకటించినట్టు ఆయన తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్,జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ ఆదివాసీ గిరిజన సంఘం,హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ,పెసా కమిటీ నాయకులతో ఇటీవల కాలంలో ప్రత్యేకంగా సమావేశమై డ్రోన్ల సర్వే నిలిపి వేసిన విషయాన్ని స్పష్టం చేసినట్టు ఆయన చెప్పారు. గ్రామసభ తీర్మానం,గిరిజనుల అనుమతి,పెసా కమిటీ ఆమోదం లేకుండా హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం సాధ్యం కాదని హైడ్రో పవర్ ప్రాజెక్టుల యాజమాన్యానికి తెలియజేశామన్నారు. గ్రామాల్లో సరదాగా ఎవరైన డ్రోన్లు ఎగురవేసిన సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు డ్రోన్లు కలిగి ఉన్న వారంతా తమ ప్రకటనను పరిగణలోకి తీసుకొని మెలగాలని అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి సూచించారు.

# గుంటసీమలో కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమం

- పాల్గొన్నా అరకులోయ ఎంపీ తనూజారాణి, జడ్పీ చైర్పర్సన్ సుభద్ర



**డుంబ్రిగుడ, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ తలపెట్టిన ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటి కరణను అడ్డుకునే దిశగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమం చేపట్టేందుకు నిర్ణయించారని అందులో భాగంగా కోటి సంతకాలు, చర్చబండ కార్యాక్రమం చేపడుతున్నమని అరకులోయ ఎమ్మెల్లే రేగం మత్స్యలింగం అన్నారు. ఈసందర్భంగా గుంటసీమ పంచాయితీ కేంద్రంలోని సర్పంచ్ గుమ్మా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజారాణి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా గుంటసీమ పంచాయితీ ప్రజాలు వారికి బొట్టులు పెడుతు పూలమాలలతో అపూర్వంగా స్వాగతించారు. వైసీపీ మూడు రంగుల జెండాలతో రచ్చబండ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన సంప్రధాయక నాగలి, గిడుగు, విలంబులను గిరిజనులు, సర్పంచ్లు ఎమ్మెల్యే, ఎంపీకు బహుకరించారు. అనంతరం అరకులోయ ఎంపీ తనూజారాణి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో కూడా 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి వీలులేదని అందుకు పూర్తిగా వ్యతిరేకిస్తున్నమని అన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నడపలని డిమాండ్ చేశారు. అనంతరం సుభద్ర, భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యంత్రి జగన్ ప్రభుత్వ పరంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకోస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం జగన్కు పేరువస్తుందనే భయంతో ఆ 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంతో ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈకోటి సంతకాల ఉద్యమంలో ప్రజలు ప్రతి ఒక్కరిని ఏకం చేసి మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయడం వల్ల జరిగే నష్టాలను వివరించి ప్రజల చేత సంతకాలు చేయించారు. డుంబ్రిగుడ మండల ప్రజాలు వైసీపీకి పూర్తి మద్దతుగా ఉన్నరని వారన్నరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాకా ఈశ్వరి, డుంబ్రిగుడ, అరకులోయ జడ్పీటీసీలు చట్టారి జానకమ్మా, శెట్టి రోషిణి, మండల పార్టీ అధ్యక్షులు పాంగి పరశురామ్, వైస్ఎంపీపీలు శెట్టి ఆనంద్రారావు, పి లలిత, మండల సర్పంచ్ పోరం అధ్యక్షుడు కె హరి, పోతంగి పంచాయితీ సర్పంచ్ వి వెంకటరావు, మండల మహిళ అధ్యక్షురాలు బి శాంతి, మండల కార్యదర్శులు బి లీలారాణి, మఠం శంకర్, హెచ్చి రామునాయుడు, నాయకులు సింహాచలం, కృష్ణరావు, చిరంజీవి, గోపాల్, దాసుబాబు, త్రినాథ్ గుంటసీమ పంచాయితీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మాడగడలో వాహనాల పార్కింగ్ స్థలం కేటాయింపు

**అరకులోయ, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని మాడగడ సన్ రైజ్ వ్యూ పాయింటు వద్ద వాహనాల పార్కింగ్ స్థలంను కేటాయించారు. ఈ పార్కింగ్ స్థలాన్ని తెలుగుదేశం పార్టీ అరకులోయ టిడిపి ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి. దొన్నుదొర సోమవారం ప్రారంభించారు.మోటారు వాహనాల డ్రైవర్ల అభ్యర్థన మేరకు ఆయన వాహనాలను నిలుపుదల చేసే స్థలాన్ని గుర్తించి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ ఆదివాసి ఆటో డ్రైవర్ల ఉపాధి లక్ష్యంగా ఈ పార్కింగ్ స్థలాన్ని ప్రారంభించినట్టు ఆయన పేర్కొన్నారు.పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు.ఇందులో భాగంగా పర్యాటక సందర్శిత ప్రాంతాల్లో పర్యాటకుల సౌకర్యార్థం సరికొత్త పద్ధతులను అవలంబిస్తుందన్నారు. అంతకుముందు వ్యూ పాయింట్ వద్ద పార్కింగ్ స్థల ప్రారంభోత్సవానికి విచ్చేసిన దొన్నుదొరకు స్థానికులు, ఆటో డ్రైవర్లు సాధారంగా స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జీ శెట్టి.చిరంజీవి, జనసేన సీనియర్ నాయకుడు సమర్ది.రఘునాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బొరిబొరి.లక్ష్మీ,తెలుగుదేశం పార్టీ నాయకులు కిల్లో. కుమార్, పాంగి.రాజు, నూకరత్నం, భీమన్న, కిల్లో. శ్యామ్,వంతల.వెంకటరావు, కొర్ర.జ్యోతి, సియ్యారి.అజయ్ దొర, సీతారాం, సిద్ధు, గొల్లోరి రాజు, రామచందర్, కాశీ, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం మీడియా కో ఆర్డినేటర్ పెట్టెలి.బాలుదొర. మాడగడ ఆటో యూనియన్ కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.



# పంచాయతీ లో హై ఓల్టేజ్ విద్యుత్ సరఫరా తొలగించండి

**- ప్రజా పిర్యాదుల వేదిక లో మెట్టూరు బిట్ 2 గ్రామస్తులు పిర్యాదు**



**కొత్తూరు, నవంబర్ 03, మేజర్‌న్యూస్:** మండలం లోని మెట్టూరు బిట్ 2 పంచాయితీ మీదుగా సరఫరా చేస్తున్న హై ఓల్టేజ్ లైన్ తొలగించాలని మెట్టూరు బిట్ గ్రామస్తులు ప్రజా పిర్యాదుల వేదిక లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. మెట్టూరు బిట్ 2 పంచాయతీ తీర్మాణం లేకుండా పంచాయతీ కార్యదర్శి కి, సభ్యుల కు తెలియ జేయకుండా గ్రామం నుండి హై ఓల్టేజ్ విద్యుత్ సరఫరా కోసం లైన్ వేశారని కలెక్టర్ కు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకొన్న గ్రామస్తులు సంభంధిత లైన్ మేన్ అడుగగా,ఊరు మొత్తం లైన్ వేస్తామని చెప్పి లైన్ మేన్ మభ్య పెట్టారని పిర్యాదు లో పేర్కొన్నారు. ఆ తర్వాత విషయం తెలుసుకోగా ఒక ప్రైవేట్ ఇండస్ట్రీ కి కొరకు హై ఓల్టేజ్ లైన్ వేసినట్లు తెలిసిందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ విషయం పై స్థానిక టిడిపి నాయకుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని గ్రమస్తులు తెలిపారు. స్థానిక ఎలక్ట్రీకల్ ఎ ఇ తో మాట్లాడడం కాకుండ జిల్లా పరిషత్ గ్రీవెన్స్ లో కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు గ్రామస్తులు వెల్లడించారు.గ్రామస్తులు చేసిన పిర్యాదు మేరకు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ కు పిర్యాదు చేసిన వారిలో పెదకోట ఆదినారాయణ, ఇస్పె ప్రశాంత్ కుమార్ ,గవర సుమన్ తదితరులు ఉన్నారు.

# క్రీడాకారులు సత్తా చాటాలి

**: ఎమ్మెల్యే గొండు శంకర్**

**- రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**



**శ్రీకాకుళం, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్-19 బాలబాలికల క్రికెట్ టోర్నమెంట్ శ్రీకాకుళంలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని కోడిరామూర్తి స్టేడియం, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానాలు ఈ పోటీలకు వేదిక కానున్నాయి. ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్‌ను స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర, దేశ జట్లకు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. అలాగే, క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు ఇది సువర్ణావకాశమని ఉద్ఘాటించారు. నూతనంగా నిర్మించనున్న స్టేడియం పనులను త్వరలోనే పూర్తి చేసి క్రీడాకారులందరికీ అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి బాలురు, బాలికల జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఈ పోటీలను నిర్వహిస్తోంది. మొదటి మూడు రోజులు (నవంబర్ 3-5) బాలురకు, ఆ తర్వాత మూడు రోజులు (నవంబర్ 6-8) బాలికలకు మ్యాచ్‌లు జరగనున్నాయి. జిల్లాకు చేరుకున్న క్రీడాకారుల బస కోసం బలగ మున్సిపల్ హైస్కూల్, ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌లలో వసతి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా కమిటీలు ఆటగాళ్లకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాయి. రిఫరీలతో పాటు సాంకేతిక సిబ్బంది ఇప్పటికే జిల్లాకు చేరుకోవడంతో పోటీల నిర్వహణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు ఎంపికవుతారని నిర్వాహకులు వివరించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఎ.రవిబాబు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బీవీ రమణ, పీఈటీ సంఘ నాయకులు ఎంవీ రమణ, పి.తవిటయ్య, ఎం.తిరుపతిరావు, ఎం.ఆనంద్ కిరణ్, ఢిల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, నిర్మల కృష్ణ, రాజేష్ గోల, సుందర్ రావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు పరిసరాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం

**కొత్తూరు, నవంబర్ 03, మేజర్‌న్యూస్:** కొత్తూరు పరిసర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. కంప్రెసర్ ఆక్సీజన్ ప్లాంట్ ఎక్విప్మెంట్ తరలింపు తో విద్యుత్ సరఫరా ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖఒక ప్రకటన లో తెలియ జేశారు. కంప్రె సర్ ఆక్సీజన్ ఏమర్జన్సీ ఆక్సీజన్ ప్లాంట్ కొత్తూరు గుండా తరలించడం వలన బధ్రతా కారణాలు దృష్ట్యా ఈ పవర్ కట్ చర్యలు తీసుకొన్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇ నరసింహ కుమార్ విడుదల చేసిన ప్రకటన లో పేర్కొన్నారు. ఈ చర్యలలో భాగంగా కొత్తూరు,మహాసింగి , బడిగాం,కుంటి భద్ర,వసప కాలనీ మెట్టూరు,నీలకంఠ పురం , లబ్బ , గొట్టిపల్లి,తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నది. అందువల్ల విద్యుత్ శాఖ అధికారులకు ప్రజలు సహకరించాలని,కావున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు విడుదల చేసిన ప్రకటన లో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మొక్కజొన్న ,ప్రత్తి రైతుకు మొంథా తుపాన్ దెబ్బ

**- దిక్కు మొక్కు లేని తెల్ల బంగారం**

**- మొలకేత్తుతున్న మొక్కజొన్న**

**- కొనే నాధుడు లేక జొన్న రైతు ఆకాశం వైపు చూపు**

**- బంగాళా ఖాతం లో అల్పపీడనం ఏర్పడుతుందని హెచ్చరిక తో రైతుల్లో ఆందోళన**



**కొత్తూరు, నవంబర్ 03, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం లో మొక్కజొన్న, ప్రత్తి రైతుకు మొంథా తుపాన్ తీవ్ర నష్టం మిగిల్చింది. ఆరు గాలం కష్టించి పండించిన మొక్కజొన్న, ప్రత్తి, అరటి పంటలు చేతికి వస్తాయన్న సమయం లో తుపాన్ దాటికి అందకుండా పోయాయని రైతాంగం సంతోషం నీరుగారిపోయింది. మొక్కజొన్న పంటలు పండి, కంకిలునుండి యంత్రాలు ద్వారా పిక్కలు వేరుచేశారు. ఇంతవరకు సంతోషించదగ్గ విషయమే. యంత్రాల ద్వారా వేరుచేసిన పిక్కలు ఎండ బెట్టేందుకు స్థలాలు లేక, కుప్పలు పోసి టార్పానులు కప్పి నిల్వ చేశారు. నాటినుండి మొంథా తుపాన్ రావడం తో టార్పానులు కప్పి ఉంచిన మొక్క జొన్నలు మొలకెత్తి రంగు మారిపోయాయి. రంగుమారిన మొక్కజొన్నలు కొండడానికి వ్యాపారులు ముందుకు రాక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా తెల్ల బంగారం (ప్రత్తి )సంగతి అతి దారుణంగా తయారైంది. ఈ ఏడాది నకిలీ ప్రత్తి విత్తనాల బారిన పడిన రైతులు మొదట్లోనే తీవ్రంగా మోసపోయారు.కొద్దోగొప్పో ప్రత్తి పంట పండిందన్న సమయంలో కూలీల కొరతవలన ప్రత్తి ఏరడం లో కొంత జాప్యం జరిగింది. ప్రత్తి ఏరడానికి కూలీలు అందుబాటు లోనికి వచ్చారన్న సమయానికి తుపాన్ రావడం తో ప్రత్తి ఏరకుండా వర్షాలకు పాడైపోయింది. ప్రత్తి క్వింటాలు మద్దత్తు ధర ఎనిమిది వేల రూపాయలు పైచిలుక గా ఉన్నా కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. జిల్లాలో ప్రత్తి కొనుగోలు కేంద్రం ఎక్కడా ప్రభుత్వం ప్రారంభించలేదు. కొత్తూరు మండలం తో సహా పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలంలో సుమారు ఐదు వేల ఎకరాల్లో ప్రత్తిని సాగుచేస్తున్నారు. మొక్కజొన్న గోనుగోలు చేసే వారు లేకపోవడం తో రోడ్లు పై కుప్పలు పోసి కొనుగోలు దారునకు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని మొక్కజొన్న, ప్రత్తి కొనుగోలుకు చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతోంది.

# ఘనంగా ప్రొఫెసర్ జయంతి వేడుకలు



**అరకులోయ, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ అమర్త్య కుమార్ సేన్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ సంక్షేమ అర్థశాస్త్రంలో విశేష కృషి అందించినందుకు 1998వ సంవత్సరంలో అర్థశాస్త్రంలో నోబుల్ బహుమతి పొందిన ఆర్థిక శాస్త్రవేత్త అమర్త్యసేన్ అన్నారు.కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. కృష్ణమోహన్ మాట్లాడుతూ అమర్త్యసేన్ గొప్ప ఆర్థికవేత్త అన్నారు.ఆయన తన గ్రంథంలో ఆకలి అంటే కేవలం ఆహారం కొరత కాదని, ఆహారానికి అర్హత, ప్రవేశ లేకపోవడం వల్ల కూడ ఆకలి వేస్తుందని నిరూపించారని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యం,స్వేచ్ఛ, సమానత్వం,ఆర్థిక న్యాయం వంటి అంశాలపై లోతైన అధ్యయనం చేశారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కొండబాబు ,అధ్యాపకులు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, పి.సుందరిరాణి,ఎస్. అప్పారావు,ఎస్.సోంబాబు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణ పై ఫిర్యాదు



**సంతబొమ్మాలి, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలం లో ఉమిలాడ గ్రామం బీసీ కాలనీలో ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణరావు ఆక్రమించారని సోమవారం జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఆక్రమణకు గురైన స్థలంలో పది సంవత్సరాలుగా వినాయకుని మండపం కోసం రేకుల షెడ్ ఉండేదని అన్నారు.అధికార పార్టీ అండతో దౌర్జన్యంగా రాడ్లు విరగగొట్టి రేకులు తీసుకుని వెళ్లిపోయి ఆ స్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మాణం చేపడుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ వార్డ్ మెంబర్ ఎం. భూలక్ష్మి, గ్రామస్తులు కోరారు.

## ప్రభుత్వ నిర్ణయం విరమించే వరకు పోరాటం

**- మెడికల్ కాలేజీ లు ప్రైవేటీకరణ కు నిరసన గా కోటి సంతకాలు**



**కొత్తూరు, నవంబర్ 03, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీ లు ప్రైవేటికరించే నిర్ణయానికి ఉపసంహా రించు కోనేవరకు వైసీపీ ఉద్యమం విరమించే ప్రసక్తి లేదని వైసీపీ నేతలు కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షులు గండివలస ఆనందరావు అన్నారు. సోమవారం మండలంలో చేపట్టిన కోటి సంతకాలు సేకరణ లో భాగంగా మండలంలో మండలంలో కురిగాం, కుద్దిగాం, మాకవరం గ్రామాలలో కోటి సంతకాలు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం వివరాలను ప్రజలకు వైసీపీ నేతలు వివరించారు. కార్యక్రమంలో గార రాజుల నాయుడు, మఠం పూర్ణ, తీర్లంగి కృష్ణమోహన్, వి లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ



ఆరిలోవ, నవంబర్ 3, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 12 వ వార్డు లో మొంథా తుపాన్ ప్రభావం వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలనే మంచి ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిత్యావసర సరుకులను విశాఖ తూర్పునియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలమేరకు నెహ్రూనగర్ లో గల రేషన్ డిపో నెంబర్ 221 ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం ఒక్కో కేజీ చొప్పున కందిపప్పు, పంచదార, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళదుంపలు అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు ఇంచార్జి అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి పోతిన భరత్,ఉపాధ్యక్షులు కొత్తలి గోపాల్, రేపాక భష్వదేవుళ్ళు,రాగుల తిమోతి, గదిపాము రవి, మైలపల్లి బాల, రాపర్తి గణపతి, పైడి మల్లేశ్వరావు,బందారు శంకర్రావు, వీరు, మహిళా నాయకులు ఇల్లా లక్ష్మీ, రాగుల షారోని, మూడడ్ల రమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిలిపివేయండి



పద్మనాభం, నవంబర్ 03, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడంపై వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ పేద ప్రజలపై కక్ష సాధింపు తగదని పేద పిల్లలు డాక్టర్లుగా అవ్వడం, పేదవాళ్ళకి ఉచితంగా వైద్యం అందడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్వహణ పేరుతో ప్రైవేట్ వ్యక్తులు చేతులలో పెట్టి సొమ్ము చేసుకుంటుందని పేద ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసి స్వలాభమే ప్రథమావధిగా ముందుకు వెళుతుందని ఆరోపించారు. అనంతరం కోటి సంతకాల సేకరణలో భాగంగా సుమారు 1000 మందితో సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. మండలంలోని ఉన్న నాయకులు కార్యకర్తలు తో మాట్లాడుతూ త్వరితగతిన గ్రామస్థాయి కమిటీలను పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, మండలంలోని వివిధ పంచాయతీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కు నిత్యవసర సరుకులు పంపిణీ



- వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్

ఆరిలోవ, నవంబర్ 3, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ కాలనీ లోగ 551 రేషన్ డిపో లో లబ్దిదారులైన కొమ్ముజీ శ్యామ్ సుందర్ రణ ప్రతాప్ కుటుంబాలకు ప్రభుత్వం వారు అందించి ఉచిత రేషన్ బుడుమూరి గోవింద్ గారి చేతుల మీదుగా 50 కేజీ ల బియ్యం, ఆయిల్, పంచదార, కందిపప్పు అందజేశారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపీ ఇంచార్జి బాదరు బాలరాజు, 9 వ వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, నల్ల ఈశ్వరరావు, కందుల దుర్గ, చాగంటి లక్ష్మి, డిపో డీలర్ కిరణ్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుడుమూరి గోవింద్ లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి కి తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# జీవీఎంసీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన వైసీపీ నాయకులు



భీమునిపట్నం, నవంబర్ 3, మేజర్‌న్యూస్: భీమిలి 3వ వార్డు పరిధిలో ఉన్నటువంటి ఎగువ పేట, బోయవీధి, గొల్ల వీధి,తోటవీధి, పెద్ద బజారు, చిన్న బజారు,రెల్లి వీధి నుండి కృష్ణా కోలనీ,గొల్లలపాలెం వరకు తదితర ప్రాంతాల్లో మంచినీరు కుళాయిలు రావడం లేదనీ, నీళ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ,ఈ మధ్యకాలంలో అయ్యప్ప స్వామి, భవానిలు, శివయ్య మాలలు ధరించి భక్తులు నీళ్లు లేక చాలా ఇబ్బందులుపడుతున్నారనీ,ఇటీవల వచ్చిన మొంథా తుఫాను కారణంగా వీధిలో లైట్లు కూడా సరిగ్గా వెలగడం లేదనీ, చీకట్లో పెద్దవారు, ముసలి వాళ్ళు, పిల్లలు అందరూ కూడా రాత్రుళ్ళు బయటికి వెళ్లలేక చాలా ఇబ్బందులతో పాటు దొంగల భయం కూడా చాలా ఎక్కువగా ఉందనీ,రాత్రుల్లో చీకటి అయితే చాలు పెట్రోల్ దొంగలు ఇంటి వద్ద ఉన్న బైకుల్లో పెట్రోల్ తీసేసి పబ్బం గడుపు కుంటున్నారనీ,అలాగే కాల్వల్లో వీధుల్లో చెత్త ఎక్కువగా పేరుకుపోవడం వలన దోమలు పెరిగిపోయి జ్వరాలు జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయనీ, కాబట్టి పారిశుద్ధ కార్మికులతో చెత్త తొలగించి కాలువల్లో పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు జల్లించవలసిందిగా కోరడమైనదనీ వివరిస్తూ వినతిపత్రం సంప్రదించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జీవీఎంసీ 3వ వార్డు వైయస్సార్సీపి అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, జనరల్ సెక్రెటరీ వాసుపల్లి కొండబాబు, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి రాంభక్త ప్రభాకర్ నాయుడు, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు చెల్లారి గౌరీ నాయుడు, వార్డ్ బూత్ కన్వీనర్ పాసి వినోద్ కుమార్, సెక్రెటరీ గేదెల సూర్య సత్యనారాయణ, కుంకు పూడి ఎర్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో జరిగే ప్రాణనష్టాల వెనుక దురదృష్టం ఎవరిది...

– భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ సూటి ప్రశ్న



భీమునిపట్నం, నవంబర్ 3, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్లో వరుస విషాదాలు జరుగుతున్న ప్రాణనష్టాలపై స్పందించిన వైసిపి భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఇటీవలి కాలంలో ఎదుర్కొంటున్న దురదృష్టకర సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని ప్రశాంతి పట్నాయక్ అన్నారు. గోదావరి పుష్కరాల సమయంలో జరిగిన తొక్కిసలాటలో అనేకమంది భక్తులు ప్రాణాలు కోలిపోయిన సంఘటన గుర్తు చేశారు.ఆ తరువాత, ఎన్నడూ జరగని విధంగా తిరుమల తిరుపతి దేవాలయంలో కూడా తొక్కిసలాట కారణంగా ప్రాణనష్టం సంభవించడం రాష్ట్రాన్ని కుదిపేసింది అని అన్నారు. ఇక ఇటీవల సింహాచలం దేవస్థానంలో గోడ కూలిన ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం, ఇప్పుడు కాశీబుగ్గ దేవాలయంలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనతో మరికొన్ని కుటుంబాలు విషాదంలో మునిగిపోయాయి అని తెలిపారు. ఈ అన్ని దుర్ఘటనలు ఒకే వ్యక్తి ముఖ్యమంత్రి పదవిలో ఉన్న సమయంలో చోటుచేసుకోవడం ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తోందనీ, మహిళలపై జరుగుతున్న అన్యాయాలు,భక్తుల ప్రాణనష్టాలు వంటి సంఘటనలు ప్రజల మనసుల్లో ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి, ఇవన్నీ ప్రభుత్వం హత్యలని ఆమె మండిపడ్డారు.

# రూ. 2.33 కోట్లతో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం, నవంబర్ 3, మేజర్‌న్యూస్: విశాఖ నగర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన పెందుర్తి జోన్ లోని 93వ వార్డులో పలు ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల వెచ్చించి సుమారు. రూ. 232.66 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వార్డ్ కార్పొరేటర్ రాపర్తి కన్నా లతో కలిసిశంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికే సాధ్యమని పేర్కొన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా ఉత్తరాంధ్రతో పాటు ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే జీవీఎంసీ నిధులతో పెందుర్తి జోన్ లోని 93 వార్డు లోని సాయి మాధవ్ నగర్ లో వినాయకుని ఆలయం ఎదురుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు అంచనా విలువ. రూ.20. లక్షలు, సాయి మాధవ్ నగర్లో సిసి రోడ్లు నిర్మాణంకు అంచనా విలువ.19.63 లక్షలు, కృష్ణానగర్ లో హోమియోపతి ఆసుపత్రి వద్ద సుమారు రూ. 31.50 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, బాలాజీ గార్డెన్స్ లో సుమారు రూ . 19.87 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం, ప్రహ్లాదపురంలో సిసి రోడ్ నిర్మాణానికి సుమారు రూ.18.50 లక్షలు, ప్రహ్లాదపురంలో శివాలయం వెనుక సుమారు రూ. 35.20 లక్షల వ్యయంతో నిర్మించిన 6 సీసీ రోడ్లు కు ప్రారంభోత్సవాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సుమారు రూ.19.98 లక్షలు, వెంకటాద్రి నగర్ లో సుమారు రూ. 34 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, పోస్టల్ కాలనీలో సుమారు రూ . 18.43 లక్షల నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభోత్సవం, శ్రీనివాస్ నగర్ లో సుమారు రూ. 15.50 లక్షల వేయంతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించామని మేయర్ తెలిపారు.అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ పెందుర్తి నియోజవర్గం ప్రాంతంలో అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం అని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళని, పెందుర్తి నియోజకవర్గం లోని ఉన్న వార్డులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అందులో భాగంగా సుమారు రూ. 2.33 కోట్లతో పెందుర్తి జోన్ లోని 93 వ వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ప్రారంభోత్సవాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హెచ్. శంకర్ రావు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉన్న కార్మికులు చెల్లింపులు కోసం మళ్ళీ పోరాడుతానంటున్నా వరహాల రాజు

– 74 ఏళ్ల వెటరన్ కార్మికనాయకుడు వరహాలురాజు



భీమునిపట్నం, నవంబర్ 3, మేజర్‌న్యూస్: జ్యూట్ కార్మికులు చెల్లింపులు విషయంలో సమైక్య పోరాటానికి తను కట్టుబడి ఉన్నామని ఐ. ఎన్.టి.సి ప్రెసిడెంట్ కాకర్లపూడి వరహాలరాజు స్పష్టం చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు తన ఆరోగ్యం బాగోలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని వివరించారు. కార్మికులు చెల్లింపులు విషయంలో అన్ని యూనియన్లు తో పోరాటం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు.జ్యూట్ భూములు అటాచ్మెంట్ కోసం డిమాండ్ చేసి అటాచ్మెంట్ చెంచామని, అటాచ్మెంట్ తీసివేయాలని కొందరు చెప్పారని వర్హాలరాజు చెప్పారు. జ్యూట్ ఆస్తులు అటాచ్మెంట్ కొనసాగించాలని జాయింట్ లేబర్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన యూనియన్లు కట్టుబడి ఉండాలని వరహాలరాజు చెప్పారు. జ్యూట్ యాజమాన్యం అటాచ్మెంట్ ఎత్తివేస్తే చెల్లింపులు చేస్తారని జాయింట్ లేబర్ కమిషనర్ కు చెప్పడం దానిని ఆయన వ్యతిరేకించారని వరహాలరాజు చెప్పారు. యూనియన్ లు జ్యూట్ ఆస్తులు అటాచ్మెంట్ కు కట్టుబడి కార్మికులు కోసం చిత్తశుద్ధి తో పనిచేయాలని సమైక్యంగా పోరాడుతామని వరహాలరాజు ప్రకటించారు.